సాక్షి 24|7
శ్రీకాకుళం
సోమవారం 28-8-2017

నిర్వహణపై నిఘా



ఎచ్చెర్ల క్యాంపస్: బీఎడ్ కళాశాలల నిర్వహణపై ఉన్నతాధికారులు నిఘా ఉంచనున్నారు. ఈ కాలేజీలపై నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రత్యేక దృష్టి పెడుతోంది. నిబంధనలు ఏ మేరకు పాటిస్తున్నారో పరిశీలించి ఆయా కళాశాలలకు గ్రేడ్లు మంజూరు చేయాలని భావిస్తున్నారు. నిబంధనల అమలు, బోధన, విద్యా ప్రమాణాల అమలు వంటి అంశాల ఆధారంగా గ్రేడ్లు ఇస్తారు. ఈ ప్రక్రియలో 'డి' గ్రేడ్ కళాశాలల నిర్వహణ ఇక కష్టం కానుంది. 'డి' గ్రేడ్ వస్తే అపరాధ రుసుం కూడా రూ.5 లక్షల వరకు వసూలు చేయవచ్చని సమాచారం. అపరాధ రుసుం వసూలు చేసి షరతులతో కూడిన అనుమతులు జారీ చేస్తారు. అప్పటికీ లోపాలు అధిగమించకపోతే ఆ కళాశాల గుర్తింపు రద్దు చేస్తారు. మరోవైపు పక్కాగా ఎన్‌సీటీఈ నిబంధనలు అమలు చేస్తే కళాశాల నిర్వహణ కష్టంగా మారుతుందని కొందరంటున్నారు. ఇప్పటికే బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాలు పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వార్త కళాశాలల యాజమాన్యాలను మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

ఇదీ పరిస్థితి..

జిల్లాలో మొత్తం 19 బీఎడ్ కళాశాలలు ఉన్నాయి. ఎడ్ సెట్ ద్వారా ప్రవేశాలు లభిస్తున్నాయి. బీఎడ్ కోర్సు కాల పరిమితి రెండేళ్లు, రెండు కళాశాలల్లో 100 సీట్లు ఉండగా, మిగతా 17 కళాశాలల్లో 50 సీట్ల చొప్పున ఉన్నాయి. అయితే 19 కళాశాలల్లో మూడు కళాశాలలు నిర్వహణ నుంచి తప్పుకున్నాయి. అఫిలియేషన్ మంజూరుకు సంబంధించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ నిర్వహించిన రేటిఫికేషన్‌కు సైతం దరఖాస్తు చేసుకోకుండా సాయిశిరీష, మిత్ర, సెయింట్ మార్క్స్ కళాశాలలు

- మిగతా 2లో▸

అమాత్యులు వచ్చేదెప్పుడు.. అవస్థలు తీరేదెన్నడు?



రణస్థలంలోని వెంకటరావుపేట ప్రాథమికోన్నత పాఠశాల ఇది. అదేంటి బంగారం లాంటి భవనం పెట్టుకుని వరండా మీద చదువులు చెబుతున్నారు అనుకుంటున్నారా? అదో విచిత్ర కథ. ఇక్కడ రెండేళ్ల కిందటే భవనం నిర్మించారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు కూడా చెల్లించేశారు. కానీ భవనం ప్రారంభించడం మర్చిపోయారు. మంత్రి కళా వెంకటరావే భవనాన్ని ప్రారంభించాలని స్థానిక టీడీపీ నాయకులు పట్టుబట్టడంతో ఇలా విద్యార్థులు గదికి తాళాలు వేసి ఎండల్లో, వానల్లో ఆరు బయటే కూర్చుని చదవాల్సి వస్తోంది. ఉదయం పాఠశాల భవనానికి తాళం వేసి రాత్రి వేళల్లో తమ సొంత అవసరాలకు 'కొందరు' వినియోగించుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనిపై మండల విద్యాశాఖాధికారి ఎ.త్రినాథరావు, ఆర్‌వీఎం ఏఈ పట్టాభిని 'సాక్షి' వివరణ కోరగా తమకు ఈ విషయం తెలీదని, పరిశీలించి త్వరతగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

\- రణస్థలం

ఎన్నాళ్లీ ఇన్‌చార్జీల పాలన?

- గిరిజన సంక్షేమ శాఖ శాశ్వత డీడీ లేక పర్యవేక్షణ శూన్యం

7లో▸

ఆరంభశూరత్వమే!

- ఐటీడీఏలో ఉద్యానవన, వెలుగు పథకాల నిర్వహణ అంతంతమాత్రమే

11లో▸

కదలరు.. వదలరు!



శ్రీకాకుళం పాతబస్టాండ్: రెవెన్యూ శాఖలో ఒకే చోట పాతుకుపోయి పనిచేసే సంప్రదాయం ఇంకా కొనసాగుతోంది. వారిని బదిలీ చేయడం, వేరే చోటకు మార్పు చేయడం వంటి వాటిపై యంత్రాంగం దృష్టి సారించడం లేదు. ఎక్కువ మంది ఆర్‌ఐలు ఒకే చోట ఏళ్ల తరబడి పని చేస్తుండడంతో అవినీతి కూడా పెరిగిపోతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు పలుకుబడి ఉన్న వాళ్లకే పని జరగడం, మిగిలిన వారు ఇబ్బందులు పడడం సాధారణమైపోతోంది. ఆర్‌ఐలుగా ఒకసారి పదోన్నతి వచ్చాక రెండేళ్లు మాత్రమే ఆ పోస్టులో ఉండాలి. తర్వాత ఇతర పోస్టులకు వెళ్లాలి. కానీ కొందరు ఆర్‌ఐ సీటు నుంచి కదలకపోవడంతో జూనియర్ అసిస్టెంట్లకు ఆర్‌ఐ కోర్సు చేసే అవకాశం లేకుండా పోతోంది.

ఆర్‌ఐ కోర్సు తప్పనిసరి

రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగికి ఆర్‌ఐ కోర్సు తప్పనిసరి. ఆ శాఖలో జూనియర్ అసిస్టెంట్ అంతకంటే తక్కువ క్యాడర్‌లో విధుల్లోకి చేరితే వారు పదోన్నతులు పొందాలంటే, తహసీల్దార్ అంతకంటే ఉన్నత పోస్టులకు వెళ్లాలన్నా తప్పనిసరిగా ఆర్‌ఐ కోర్సు చేయాలని ఉంటుంది. ఈ కోర్సులో

- మిగతా 2లో▸

- ఒకే చోట పాతుకుపోతున్న ఆర్‌ఐలు
- కోర్సు పూర్తయినా సీటు వదలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు
- వారం రోజుల్లో కొత్తగా 23 మందికి ఆర్‌ఐ పోస్టులు

కదలరు.. వదలరు!

▶మొదటిపేజీ తరువాయి

రెండేళ్లలో ఏడాదిన్నర కాలం ఆర్‌ఐ గాను, మరో ఆరు నెలలు సివిల్ సప్లై ఆర్‌ఐ గాను తప్పని సరిగా పనిచేయాలి. ఇలా పని చేయకుంటే పదోన్నతుల సమయంలో ఇబ్బందులు తప్పవు. అయితే ఇటీవల ఈ కోర్సు చేసేందుకు కొత్తవారికి అవకాశం రాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒకే చోట..

దీర్ఘకాలికంగా ఒకే చోట పనిచేసినవారు జిల్లాలో సుమారుగా 27 మంది ఉన్నారు. వాస్తవానికి జిల్లాలో 38 మండలాలకు 72 మంది ఆర్‌ఐలు ఉండాలి. అలాగే ప్రతి నియోజకవర్గానికి ఒకరికి తక్కువ లేకుండా సివిల్ సప్లై ఆర్‌ఐ ఉంటారు. అయితే వీరిలో రెండేళ్ల కంటే ఎక్కువ సమయం కోర్సులో ఉన్నవారు 27 మంది ఉన్నారు. వీరికి స్థానం చలనం చేస్తే మరింత మంది కొత్తవారికి ఆర్‌ఐ కోర్సులు పూర్తి చేసే అవకాశం వస్తుంది.

- 2011 నుంచి ఆర్‌ఐలు గా చేస్తున్న వారు జిల్లాలో 11 మంది ఉన్నారు. గార, పొందూరు, రణస్థలం, ఎల్‌ఎన్‌పేట, భామిని, ఆర్.ఆమదాలవలస, టెక్కలి, సంతబొమ్మాళి, పలాస మందసల్లో ఆర్‌ఐలుగా ఒక్కొక్కరు పనిచేస్తున్నారు. వీరంతా ఆర్‌ఐలుగా సుమారు ఆరేళ్లుగా ఒకే చోట పని చేసిన వారు కావడం విశేషం.
- 2012 నుంచి ఆమదాలవలలో ఒక ఆర్‌ఐ పనిచేస్తున్నారు. ఐదేళ్లుగా ఈయన ఒకే చోట పనిచేస్తున్నారు.
- 2013 నుంచి ఐదుగురు ఆర్‌ఐలు పనిచేస్తున్నారు. వారు నరసన్నపేట, బూర్జ, రాజాం, సోంపేట, వజ్రపుకొత్తూరులో ఉన్నారు. వీరు నాలుగేళ్లుగా ఒకే చోట పని చేస్తున్నారు.
- 2014 నుంచి ఒకే చోట పని చేస్తున్నవారు ఆరు మంది ఉన్నారు. కవిటిలో ఇద్దరు, సారవకోట, రాజాం, సంతకవిటి, గార, బూర్జ, శ్రీకాకుళం జి.సిగడాం మండలాల్లో ఉన్నారు. వీరు మూడేళ్ల కంటే ఎక్కువ కాలంగా ఆ స్థానంలో ఉన్నారు.
- 2015 నుంచి చేస్తున్నవారు ఒకరు ఉన్నారు. సారవకోట ఆర్‌ఐగా పనిచేస్తున్నారు.

మరో వారం రోజుల్లో రెవెన్యూ విభాగంలో కొత్తగా మరో 23 మందికి ఆర్‌ఐలుగా పదోన్నతులు కల్పించేందుకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే జూనియర్ అసిస్టెంట్లలో సీనియారిటీ జాబితాలను సిద్ధం చేశారు. వారికి మండలాల్లో ఆర్‌ఐ కోర్సులు చేసేందుకు జాబితాలు తయారు చేస్తున్నారు.

ఈ జాబితాలో ఉన్న వారికి మరో వారం రోజుల్లో పోస్టింగ్ ఉత్తర్వులు రానున్నాయి. అయితే దీర్ఘకాలికంగా ఒకే చోట ఉన్నవారిని స్థాన చలనం చేస్తే మరింత మందికి ఆర్‌ఐ కోర్సులు చేసేందుకు అవకాశం వస్తుందని జూనియర్లు చెబుతున్నారు.

నిర్వహణపై నిఘా


బీఎడ్ విద్యార్థులు (ఫైల్)

▶మొదటిపేజీ తరువాయి

దూరంగా ఉన్నాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న కళాశాలల్లో ఏ గ్రేడులో ఒక్క కళాశాల సైతం ఉండే అవకాశం లేదు. అంటే అపరాధ రుసుం చెల్లించటం, షరతులతో కూడిన అనుమతులతో మాత్రమే ఇవి కొనసాగే వీలుంది. మరో పక్క రూ.లక్షల్లో అపరాధ రుసుం చెల్లింపు, రూ.లక్షల్లో నిర్వహణకు ఖర్చు చేయడం కూడా బీఎడ్ కళాశాలలకు తలకు మించి భారం కానుంది. ఎన్‌సీటీఈ ప్రస్తావించిన లోపాలు సైతం నివారించాలి.

ఇవీ నిబంధనలు..

ఏ–గ్రేడులో కళాశాల ఉండాలంటే 100 సీట్లు ఉంటే 16 మంది, 50 సీట్లు ఉంటే 8 మంది అర్హులైన బోధకులు ఉండాలి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నెట్, ఏపీ సెట్, డాక్టరేట్ వంటి అర్హతలు బోధకులకు ఉండాలి. జీతాలు యూజీసీ స్కేల్ మేరకు చెల్లించాలి. ఆన్‌లైన్‌లో నేరుగా బోధకుల బ్యాంకు అకౌంట్లతో జీతం జమ కావాలి. ప్రస్తుతం బోధకులు పక్కన పెడితే చాలా కళాశాలలకు అర్హులైన ప్రిన్సిపాళ్లు సైతం లేరు. ఇక మౌలిక వసతులు, గ్రంథాలయం, క్రీడా మైదానం, వంటి సౌకర్యాలు సైతం ఎన్‌సీటీఈ నిబంధనలు మేరకు ఉండాలి.

అయితే శత శాతం ప్రవేశాలు, రూ.లక్షల్లో మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లు అమ్ముకునేటప్పుడే బీఎడ్ కళాశాలు ఈ నిబంధనలు పాటించలేదు. ప్రస్తుతం కనీస ప్రవేశాలు లేని పరిస్థితిలో ఉన్నాయి. నిర్వహణ రోజురోజుకూ భారమవుతోంది. కొన్ని మూత పడటానికి సైతం సిద్ధంగా ఉన్నాయి.

ఈ పరిస్థితుల్లో ఎన్‌సీటీఈ నిబంధనలు అమలు చేసినా సాధ్యం కాదు. మరో పక్క నిబంధనలు కఠినంగా అమలు చేస్తే ప్రస్తుత పరిస్థితుల్లో కళాశాలలు చాలా వరకు గుర్తింపు కోల్పోవాల్సి వస్తుంది. సీనియర్ కళాశాలలు సైతం గుర్తింపు కోల్పోతాయి. అయితే న్యాయస్థానంను ఆశ్రయించి నెట్టుకువచ్చే ప్రయత్నంలో కొన్ని యాజమాన్యాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో ఎన్‌సీటీఈ ఈ నిబంధనలు అమలు చేస్తుంది. దేశంలో ఇతర రాష్ట్రాల నిబంధనలు సైతం ఇక్కడ యాజమాన్యాలు పరిశీలిస్తున్నాయి. గుజరాత్ వంటి రాష్ట్రంలో యాజమాన్యాలకు అనుకూలంగా న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తున్నారు. ఉన్నత విద్యామండలి, స్థానికంగా అఫిలియేషన్ మంజూరు చేస్తున్న యూనివర్సిటీలు షరతులతో కూడిన అనుమతులు ఇస్తున్నాయి. దీంతో ఎస్‌సీటీఈ పెద్దగా పట్టించుకోవటం లేదు. ఈ ఏడాది మాత్రం గ్రేడింగ్ విధానం తెరపైకి తేవటంతో ప్రైవేట్ బీఎడ్ కళాశాలల్లో కలకలం ప్రారంభమైంది.

సెప్టెంబర్ 15న జాతీయ శిష్టకరణ సంఘం ఓబీసీ సభ

విజయనగరం అర్బన్: శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 15న విశాఖపట్నంలో నిర్వహించే జాతీయ స్థాయి ఓబీసీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సంఘ జిల్లా కమిటీ విజయనగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిష్టకరణ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ నిర్వహించే సమావేశంలో ఓబీసీ సౌకర్యాలపై సమీక్షిస్తామని తెలిపారు. ఓబీసీ వల్ల కేంద్ర ప్రభుత్వంలో లభించే అవకాశాలు, సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. సమావేశంలో సంఘ ఓబీసీ విభాగం కన్వీనర్ ఎం.సింహగిరి, జి.జయబాబు, సంఘ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎంపీ తిరుపతిరావు, కార్యదర్శి గౌరీశ్వరరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

మనిషిని మనిషిగా చూపించేదే 'కన్యాశుల్కం'


గురజాడ వాడిన కుర్చీ, టేబుల్

- గురజాడ పాత్రలు సజీవ సాక్ష్యాలు
- గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు నేడు
- గురజాడ విగ్రహం నుంచి స్మారకభవనం వరకూ ర్యాలీ
- రజత ఫలకం, ఉత్సవ సావనీర్ ఆవిష్కరణ
- హాజరుకానున్న ఇన్‌చార్జి మంత్రి

ఆడపిల్లలను అంగడి సరుకులా సంతలో అమ్మడం.. బాల్య వివాహాలు, వేశ్యవృత్తి, న్యాయస్థానాల తీరు తెన్నులు, భర్త చనిపోయిన భార్యల దుర్భర జీవితాలు, అమాయకులను నమ్మించి మోసం చేసే తీరును కళ్లకు కట్టినట్టు చూపించేదే కన్యాశుల్కం నాటకం. విభిన్న పాత్రల సమాహారం. నాటి సమాజాన్ని జా గృతం చేసేందుకు మహాకవి గురజాడ అప్పారావు రచించిన నాటకం ప్రదర్శించి 125 ఏళ్లు పూర్తయింది. జాతీయ ఉత్సవాలకు విజయనగరం ముస్తాబైంది. గురజాడ స్వగృహంలో సోమవారం ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా నాటకం తీరు తెన్నులు, గురజాడను కదిలించిన నాటి అంశాలను ఓ సారి గుర్తు చేసుకుందాం.





విజయనగరం టౌన్: మహాకవి, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటకం కన్యాశుల్కం. 1892లో తొలిసారిగా గురజాడ స్నేహితులు గోమటం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ హైస్కూల్‌లో తొలి ప్రదర్శన నిర్వహించారు. 1992లో డాక్టర్ డి.వై సంపత్ కుమార్ కన్వీనరుగా వందేళ్ల కన్యాశుల్కం ఉత్సవాలను స్థానిక ఎం. ఆర్.కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. అప్పుడు తొమ్మిది గంటల పాటు సంపూర్ణ కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శించారు. 2017 ఆగస్టు నెలతో 125 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ జాతీయ ఉత్సవాలను నిర్వహిస్తోంది.

అజరామరం కన్యాశుల్కం

కన్యాశుల్కం నేటికి 125 ఏళ్లు పూర్తిచేసుకున్నప్పటికీ అందులోని ప్రతీ అంశం నేటి సమకాలీన అం శాలతో ముడిపడే ఉంది. ఆడ పిల్లలను డబ్బులకు సంతలో పశువులను అమ్మినట్లు అమ్మేవారు. దీని ని నిర్మూలించేందుకు ఆనంద గజపతిరాజు చట్టం తేవాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు. ఆనందగజపతిరాజు ప్రేరణతో గురజాడ కన్యాశుల్కాన్ని సృష్టించారు.

సుమారు 40కి పైగా పాత్రలతో కన్యాశుల్కంలోని ప్రతి అం శాన్ని సమాజ మార్పునకు, కొత్త ఆలోచనలు మ నిషిలో రావాలని, మనిషిని మనిషిగా చూడాలని, గురజాడ తన పాత్రలకు జీవం పోశారు. నాడు డబ్బులకు ఆడపిల్లలను కొనుగోలు చేసేవారు. ఇప్పుడు డబ్బిచ్చి పెళ్లి కొడుకులను కొనుక్కుంటున్నారు. నాడు కన్యాశుల్కం. నేడు వరకట్నం నడుస్తోంది. బాల్య వివాహాలను అరికట్టడం, వేశ్యవృత్తి నిర్మూలన, న్యాయస్థానాల్లో తీరుతెన్నులు, భర్త చనిపోతే భార్యలు పడే బాధలను కళ్లకు కట్టినట్లు తను సృష్టించిన పాత్రలతో చూపించారు.





భాగవతంపై గురజాడ రాసుకున్న పేరు

పాత్రల తీరు అనన్యసామాన్యం

'ఎప్పటికెయ్యద ప్రస్తుత.. అప్పటి కామాటలాడి' అన్న విధంగా గిరీశం పాత్రను అబద్దాలే ఆయువుపట్టుగా ఏ ఎండకు, ఆ గొడుగు పడుతూ పబ్బం గడిపే పాత్రలో చక్కగా చూపించారు. బుచ్చమ్మ ను లేవదీసుకుని వెళ్లేందుకు పథకం పన్నుతాడు. అది నెరవేరదు. నాటకానికి ప్రతినాయకుడు గిరీశం. నాటకంలో మధురవాణి ప్రధాన పాత్ర అత్యద్భుతం. సంస్కారం, మానవత్వం ఆమె ఆభరణాలు. అగ్నిహోత్రవధానులు రెండో కుమార్తె సుబ్బి పెళ్లి తప్పించడంతో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మధురవాణి నాటకానికి మణిపూస. ఒకే సమస్యతో బాధపడుతున్న ముగ్గురు మహిళలను మూడు విభిన్న కోణాల్లో గురజాడ సృష్టించారు. బుచ్చమ్మ అమాయకురాలు. ప్రపంచ జ్ఞానం లేనిది. మీనాక్షి రామప్ప పంతులు మాయలో పడుతుంది. పెళ్లి చేసుకుంటాడని నమ్ముతుంది. అంధ విశ్వాసాలను ఎదురించే ధీరురాలిగా సృష్టించారు గురజాడ. పూటకూలమ్మ పాత్ర గిరీశంతో కలిసి ఉంటుంది. వీటితో పాటూ లుబ్ధావధానులు, కరటకశాస్త్రి, రామప్పపంతులు, సౌజన్యారావు పంతులు ఇలా ప్రతీ పాత్ర ఓ అద్భుతమని చెప్పుకోవచ్చు.

సమాచార హక్కు చట్టంతో సుపరిపాలన

● స.హ.చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగార్జున



సమావేశంలో మాట్లాడుతున్న వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం నాగార్జున

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వ సంక్షేమాలు, ఫలాలు సామాన్యుల చెంతకు చేరాలంటే రాజ్యాంగం ప్రసాదించిన సమాచార హక్కు చట్టం (స.హ.చట్టం) అమలు ద్వారానే సాధ్యమవుతుందని స.హ.చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం నాగార్జున అన్నారు. నగరంలోని విద్యాధరి కళాశాలలో ఐక్యవేదిక జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలు అవినీతిరహితంగా, పారదర్శకంగా అమలుకావాలంటే సమాచార హక్కు చట్టం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఒకేసారి మార్పు సాధ్యం కాదని, దశలవారీగా సాధించాలని, అందుకు నిరంతర కృషి అవసరమని పేర్కొన్నారు. ప్రజా చైతన్యం, పరస్పర సహకారంతో చట్టం శతశాతం అమలవుతుందన్నారు. ఇందుకు విద్యావంతులు, మేధావులు, యువత సహకారం అవసరమని చెప్పారు. ఐక్యవేదిక ఉత్తరాంధ్ర సమన్వయ కర్త పుట్టా గంగయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ప్రజలకు క్షేత్రస్థాయిలో చేరాలని, అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు అంగర రాము, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సమాచార హక్కు చట్టం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షునిగా సీపాన గోవిందరావు, ప్రధాన కార్యదర్శిగా జె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎం.రవికుమార్, శ్రీహరి, బి.మోహనరావు, కార్యదర్శులుగా పి.చంద్రపతిరావు, జె.గోవిందరావు, కార్యాలయం కార్యదర్శులుగా ఎం.సుబ్బారావు, యు.వి.రమణ, కోశాధికారిగా బి.సురేష్, డివిజన్ సమన్వయకర్తలుగా అమిరుల్లా బేగ్, పి.వెంకట్రావు, మీడియా కన్వీనర్‌గా ఎం.రామకృష్ణారావు, ఢిల్లీచైతన్యలను ఎన్నుకున్నారు.

సముద్రంలో వ్యక్తి గల్లంతు



విలపిస్తున్న కుటుంబసభ్యులు, (ఇన్‌సెట్లో) పోలీసు (ఫైల్ ఫొటో)

ఎచ్చెర్ల/ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని బుడగట్లపాలెం గ్రామానికి చెందిన కుందు పోలీసు (27) గుజరాత్‌కు వలస వెళ్లి అక్కడ సముద్రంలో గల్లంతయ్యాడు. శుక్రవారం రాత్రి మరో నలుగురు మత్స్యకారులతో కలిసి వేటకు వెళ్లిన పోలీసు సముద్రం మధ్యలో అలల ఉధ్ధృతికి గల్లంతయ్యాడు. మిగిలిన నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం వరకూ గాలించినా పోలీసు ఆచూకీ లభ్యం కాకపోవడంతో వెంటనే ఈ విషయాన్ని బుడగట్లపాలెం కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు. పోలీసుకు భార్య భారతితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత మృతి


మృతిచెందిన కల్యాణి

జి.సిగడాం : ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత మృతి చెందింది. జి.సిగడాం మండలం నడిమివలస గ్రామానికి చెందిన మీసాల కల్యాణి (24) భర్తతో తగాదా పడి ఈ నెల 26న చీమలమందు తాగింది. వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు రాజాం తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుంచి శ్రీకాకుళం రిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారంమృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కల్యాణికి ఆరేళ్ల క్రితం గోవిందరావుతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. గోవిందరావు తాగుడుకు బానిస కావడాన్ని జీర్ణించుకోలేక నిలదీసినట్లు తెలిసింది. ఈ సమయంలోనే భార్యాభర్తల మధ్య వివాదం రావడంతో మనస్థాపానికి గురైన ఆమె చీమల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారిపై ఎచ్చెర్ల సమీపంలో కేశవరెడ్డి పాఠశాల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. చిలకపాలేం వైపు వెళుతున్న ఆటోను ఓవర్ టేక్ చేసే క్రమంలో వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జి.సిగడాం మండలం నక్కపేటకు చెందిన పొగిరి పాపారావుతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు వీరిని 108 అంబులెన్సులో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

వీరఘట్టం: మండల కేంద్రం వీరఘట్టంలో పెట్రోల్ బంకు సమీపంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో బైక్‌పై వెళుతున్న బాజీరావు అనే యువకుడు ఎదురుగా వస్తున్న ఓ పందిని తప్పించబోయి అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో యువకుడి తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతని మిత్రులు, బంధువులు బాజీరావును విశాఖపట్నం తరలించి చికిత్స అందిస్తున్నారు.

చింతవానిపేటలో పిడుగుపాటు

● రూ.1.50 లక్షల నష్టం

వజ్రపుకొత్తూరు: మండలంలోని అమలపాడు గ్రామం పరిధిలోని చింతవానిపేటలో శనివారం రాత్రి పిడుగుపాటుకు సుమారు రూ.1.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ఆర్‌ఐ కె.రామకృష్ణ, వీఆర్‌ఓలు ఇందిరా ప్రియదర్శిని అంచనా వేశారు. గ్రామానికి చెంది బైయ్యి జయమ్మకు చెందిన రేకు ఇంటిపై పిడుగు పడటంతో విద్యుత్ మీటర్, అద్దాలు, ఫ్యాన్‌లు, బల్బులు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడిన సమయంలో బాధితురాలు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. పిడుగు ప్రభావంతో సమీపంలోని యలమంచిలి దాసప్పకు చెందిన ఐదు కొబ్బరి చెట్లు పూర్తిగా కాలిపోయాయి.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

ఎల్.ఎన్.పేట:

లక్ష్మీనర్సుపేటలో ఆదివారం విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామంలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు వేసేందుకు యంబరాం గ్రామానికి చెందిన వెలమల వెంకటరావు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ముందుగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని స్థానిక లైన్‌మేన్ రెడ్డి వాసుతో మాట్లాడి ఎల్‌సీ తీసుకున్నాడు. అనంతరం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్‌ను ఆపేందుకు వెళ్లిన వెంకటరావు టెస్టర్‌తో తనిఖీ చేస్తున్న సమయంలో షాక్‌కు గురై నేలపై పడిపోయాడు. చేతికి తీవ్ర గాయం కావడంతో స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఈ విషయమై లైన్‌మేన్ వాసు మాట్లాడుతూ పట్టణ ఫీడర్‌కు ఎల్‌సీ తీసుకున్న వ్యక్తి గ్రామీణ ఫీడర్‌పై సరఫరా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి పనిచేయాలని భావించడంతో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.


గాయాలపాలైన వెంకటరావు

సెప్టిక్ ట్యాంకులో పడి ముగ్గురికి గాయాలు

రేగిడి : మండలంలోని అంబాడ గ్రామంలో సెప్టిక్‌ట్యాంకులో పడి ముగ్గురు గాయాలపాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన లెంక భాస్కరరావు ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేపడుతున్నారు. సెప్టిక్ ట్యాంకుపై సిమెంట్ పలకలు వేస్తుండగా ఒక్కసారిగా విరిగిపోయాయి. దీంతో లెంక భాస్కరరావుతోపాటు గ్రామానికి చెందిన కెల్ల సత్యం, చుక్క నారాయణరావులు ట్యాంకులో పడిపోయారు. ఈ ఘటనలో కెల్ల సత్యం కుడి కాలు విరిగిపోగా మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో రాజాం కేర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హెచ్‌సీ రిప్పన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద యువకుడు హల్‌చల్

టెక్కలి: టెక్కలి జగతిమెట్ట సమీపంలో ఆదివారం ఓ యువకుడు హల్‌చల్ సృష్టించాడు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహం పైకెక్కి తలపై పిడి గుద్దులు కురిపిస్తూ పెద్దగా కేకలు వేశాడు. ఇది గమనించిన స్థానికులు టిడీపీ నాయకులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. ఈ యువకుడిని సంతబొమ్మాళి మండలం సీరపువానిపేట గ్రామానికి చెందిన బుడ్డపు రమేష్‌గా గుర్తించాడు. ఈయన మద్యానికి పూర్తిగా బానిసయ్యాడు. సైకోగా మారి ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతూ ఉంటాడని గ్రామస్తులు చెబుతున్నారు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు అనేకం చేశాడని సమాచా రం.


ఎర్రన్నాయుడు విగ్రహం తలపై కూర్చున్న రమేష్
వీరంగం సృష్టించిన రమేష్(ఇన్‌సెట్లో)

డెంగీ జ్వరంతో ఉపాధ్యాయుడు మృతి


మర్రిపాటి జగ్గారావు (ఫైల్ ఫొటో)

కంచిలి: మండలంలోని తలతంపర గ్రామానికి చెందిన మర్రిపాటి జగ్గారావు(47) అనే ఉపాధ్యాయుడు ఆదివారం వేకువజామున మృతిచెందారు. ఈ నెల 22న జ్వరం రావటంతో సోంపేటలోని ఓ ఆస్పత్రిలో వైద్యం చేయించి, మరోవైపు రక్త పరీక్ష చేయించడంతో డెంగీ జ్వరమని నిర్ధారణ అయ్యింది. వెంటనే విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం వేకువజామున జగ్గారావు మృతిచెందారు. ఈయన సోంపేటలోని ఏపీ మోడల్‌స్కూల్‌లో తెలుగు పి.జి.టి.గా పనిచేస్తున్నారు. ఇతనికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. జగ్గారావు గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరయ్యారు. తర్వాతడీఎస్సీ పరీక్ష రాసి ఉత్తీర్ణుడై ఉపాధ్యాయునిగా విధుల్లో చేరారు. ఇతని సోదరుడు మర్రిపాటి లక్ష్మణరావు కవిటి మండలం బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. జగ్గారావు మృతి చెందారనే వార్త తెలియగానే పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి కుటుంబాన్ని పరామర్శించారు.

ఏపీఎస్ ఆర్టీసీలో సరుకు రవాణా ప్రారంభం


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పార్సిల్ కార్యాలయం ప్రారంభిస్తున్న ప్రకాష్‌బాబు

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో ఆదివారం నుంచి సరుకు రవాణా ప్రారంభించినట్లు సంస్థ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీకాకుళంలోని కాంప్లెక్స్ కార్యాలయంలో సరకు రవాణాకు సంబంధించిన కేంద్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ప్రకాష్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీలో సరకు రవాణా చేసిన ఏఎన్‌ఎల్ కార్యకలాపాలకు ఈ నెల 26వ తేదీతో ఒప్పంద గడువు ముగిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీయే సొంతంగా సరుకు రవాణా చేసేందుకు నిర్ణయించిందన్నారు. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరుకు వివరాలు, చేరికను లైవ్ యాప్ ద్వారా ట్రాక్ చేసి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల మేనేజర్లు డి.ఢిల్లేశ్వరరావు, నంబాళ్ల అరుణకుమారి, ఏటీఎం కమర్షియల్ ఎం.సన్యాసిరావు, పీఆర్‌ఓ బీఎల్‌పీ రావు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

దేవాలయాల నిర్వాహకులు:


- కూన పులి సూర్యనారాయణమూర్తి– మల్లిఖార్జున స్వామి దేవాలయం, పొందూరు: సెల్: 08941242934
- గన్నవరపు నాగేశ్వర శర్మ–కంచి కామాక్షి దేవాలయం, పొందూరు: సెల్: 9849442184
- కూనపులి విశ్వేశ్వర శర్మ– షిరిడిసాయి ఆలయం, పొందూరు: సెల్: 8106818284
- పొందూరు శ్రీనివాసాచార్యులు– వెంకటేశ్వర స్వామి ఆలయం, పొందూరు: సెల్: 9676814842
- సంగీతం మాస్టారు: రమణ: 9618805616
- బెహర శివప్రసాద్– యోగా మాస్టారు, పొందూరు: సెల్: 8332858419.

సంగీత, నృత్యాల కోసం..



- రఘుపాత్రుని శ్రీకాంత్, శివశ్రీ నృత్య కళానికేతన్, డీసీసీబీ కాలనీ, శ్రీకాకుళం: :9440550330;
- ఎన్.పి.కవిత, శ్రీసత్యసాయి నృత్య కళానికేతన్, శాంతినగర్ కాలనీ,శ్రీకాకుళం: 9951543434;
- కె.శివకుమార్, శ్రీశివసాయి నృత్య కళానికేతన్, శ్రీకాకుళం: 9949861615;
- టి.నీరజ, అభినయ నృత్య నికేతన్, నక్కవీధి, శ్రీకాకుళం: 9705537328
- సుసరాపు లక్ష్మీగణపతి శర్మ, శ్రీరాజరాజేశ్వరీ సంగీతం పీఠం, కత్తెర వీధి, శ్రీకాకుళం: 9440513579
- సీహెచ్ వేంకటరావు, వీఆర్ఇన్స్టిట్యూట్, కీబోర్డు, గిటార్, వోకల్ శిక్షణకుడు, పాండురంగ వీధి, శ్రీకాకుళం: 390611285
- కీర్తిప్రియ :కూచిపూడి నృత్యాలయం. బండివీది. నరసన్నపేట 8886114849
- కేదారినాద్ : యోగా శిక్షకులు నడగాం, 9848619985
- కింజరాపు రామారావు, స్వామివివేకానందా ద్యాన యోగా కేంద్రం నరసన్నపేట 9949610210
- పొన్నాన శ్రీరాములనాయుడు శారదా సంగీత అకాడమీ భవానీపురం : 9553325636

ఆలయాలు:



- అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయం ఈవో: 9491000709
- శ్రీఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు: 9440873834
- నారాయణ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు: 9490904111
- పాలకొండ కోటదుర్గమ్మ ఆలయం ఈఓ, 77994 99906

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ–	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

ఆదిత్యుని సమాచారం



● అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామికి సోమవారం తెలవారు జామున 4 గంటలకు మేలుకొలుపు, సుప్రభాత సేవ అనంతరం ఉషఃకాలార్చన, ప్రత్యేక పూజలు. ● 6 గంటల నుంచి భక్తులు సర్వదర్శనం, నిత్యప్రసాద పంపిణీ. ● 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. ● స్వామి క్షేత్రపాలకులైన భువనేశ్వరి సహిత రామలింగేశ్వరస్వామికి ఏక వార రుద్రాభిషేకాలు. ● మధ్యాహ్నం12 గంటల నుంచి నిత్య అన్నదానం. ● 2:30 నుంచి ఒంటి గంట వరకు మహానివేదన సేవ, మహారాజభోగం. ● నవగ్రహ మండపంలో నవగ్రహాలకు నిత్య అర్చనలతో పాటు చంద్రునికి అర్చనలు, అభిషేకాలు. ● సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి. ● రాత్రి 7:30 గంటలకు ఏకాంత సేవ. ● 8 గంటలకు పవళింపు సేవ.

శ్రీముఖలింగం సమాచారం



జలుమూరు: శ్రీముఖలింగేశ్వరునికి అష్టతీర్థ రాజమహాయోగం సందర్భంగా సోమవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం. ● సోమతీర్థంలో పుణ్యస్నానాలు ప్రారంభం ● సోమేశ్వరస్వామి దర్శనం ● 12.30 గంటలకు రాజావారి అన్నభోగం. ● ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. ● 2 గంటల నుంచి సర్వదర్శనాలు ● గ్రహణం సందర్భంగా సాయంత్రం 3.30 గంటలకు మూసివేత

సింహాచలం సమాచారం



● ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన ● ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు ● రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు **గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



● ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం. ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం. ● రాత్రి 7గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం ● రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	29,720–00
బంగారం(22సి. 10గ్రా.)	27,780–00
వెండి (కిలో)	40,000–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹ 90	₹135	₹ 155

శ్రీకాకుళం వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
33.9°	26.6°



నేడు : ఉదయం వేడిగా ఉంటుంది. మోస్తరు వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్ఠం 31.5డి. కనిష్ఠం: 26.5డి.



రేపు : ఉదయం అనుకూలంగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్ఠం: 32డి. కనిష్ఠం: 25డి.



బుధవారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్ఠం : 32డి. కనిష్ఠం : 25డి.

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30	నంద్యాల జడ్జిమెంట్
మ.12.00	నంద్యాల జడ్జిమెంట్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	పండగ వేళ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

సమస్యల స్టేడియం

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని కోడి రామ్మూర్తి ఇండోర్ స్టేడియం సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. దీంతో క్రీడాకారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. మూడున్నర దశాబ్దాల క్రితం నిర్మితమైన ఈ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్‌తోపాటు వెయిట్‌లిఫ్టింగ్, తైక్వాండో, జూడో వంటి క్రీడాంశాలు ఆడుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. తొలినాళ్లలో భాగానే ఉన్నా.. అనంతరం అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పరిస్థితి తారుమారైంది. పైకప్పుకు రంధ్రాలు పడటంతో కష్టాలు మొదలయ్యాయి. మరుగుదొడ్లు మూలకు చేరాయి. లైట్లు ఛిన్నాభిన్నమయ్యాయి. పలుచోట్ల ఉడెన్ కోర్టులు బద్దలై పగిలిపోయాయి. వర్షపునీరు చిమ్ముతుండటంతో కోర్టులు అధ్వానంగా మారాయి. కోడిరామ్మూర్తి స్టేడియం పునర్నిర్మాణానికి నిధులు విడుదలై మూడేళ్లు కావస్తున్నా ఇంతవరకు అతీగతి లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

- **కోడిరామ్మూర్తి ఇండోర్‌లో స్టేడియంలో కారిపోతున్న పైకప్పు**
- **అధ్వానంగా ఉడెన్ కోర్టులు**
- **ఇబ్బందుల్లో బ్యాడ్మింటన్ క్రీడాకారులు**





బీటలువారిన బ్యాడ్మింటన్ ఉడెన్ కోర్టు దుస్థితి



అధ్వానంగా పైకప్పు లైట్లు



బ్యాడ్మింటన్ కోర్టులో చిమ్ముతున్న వర్షపు నీరు

పునర్నిర్మాణం జరిగేనా!

కోడిరామ్మూర్తి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణం ఇప్పట్లో జరిగేలా కనిపించడంలేదు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ప్రత్యామ్నాయ వేదిక చూపించి, ఇండోర్ స్టేడియాన్ని నేలమట్టం చేయడానికి చర్యలు తీసుకోవాలని సంఘ ప్రతినిధులు పట్టుబడుతున్నారు. ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తూనే.. డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే బ్యాడ్మింటన్‌కు ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియాన్ని నిర్మించుకుంటామని విన్నవించారు. ఈ దిశగా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

ముఖ్యమైన సమస్యలివీ..

- ఇండోర్‌స్టేడియం నాలుగు వైపులా గోడలు బీటలు వారాయి. గోడలపై కలుపు మొక్కలు దర్శనమిస్తున్నాయి.
- సరైన వెలుతురు సదుపాయం లేదు. దీంతో క్రీడాకారులు ప్రమాణాలతో కూడిన శిక్షణకు నోచుకోవడంలేదు.
- పైకప్పు పెచ్చులూడుతోంది. ఔత్సాహికులు, క్రీడాకారులపై పెచ్చులు పడుతున్నాయి. పైకప్పుకు రంధ్రాలు పడ్డాయి. చిన్న చిరుజల్లు కురిసినా వర్షపునీరంతా ఇండోర్‌స్టేడియం లోపలికి వెళ్తోంది. ఉడెన్ కోర్టులు పాడవుతున్నాయి.
- డ్రెస్సింగ్ రూమ్ లేదు. దీంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా మారి దుర్వాసన వెదజల్లుతున్నాయి.
- బ్యాడ్మింటన్ కోర్టులు నాసిరకంగా తయారయ్యాయి. ఉడెన్ కోర్టులు పలుచోట్ల బీటలు వారగా, మరికొన్నిచోట్లు విరిగిపోయాయి. వెలుపుల గోడలకు అమర్చిన లైట్లన్నీ పగిలిపోయాయి. వాటికి విద్యుత్ సరఫరా కూడా లేకపోవడంతో ఫ్లడ్‌లైట్లు నిరుపయోగంగా మారాయి.

సత్యసాయి ధర్మక్షేత్రంలో అన్నదానం

గార: కూర్మనాథాలయ సమీపంలోని సత్యసాయి ధర్మక్షేత్రంలో ఆదివారం 300 మంది భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి ఆదివారం కూర్మనాథున్ని దర్శించేందుకు వచ్చిన దూర ప్రాంత భక్తులకు ఈ అన్నదానం చేస్తుం టారు. ఈసారి శ్రీకూర్మం గ్రామానికి చెందిన సింహాద్రి తవిటయ్య సమకూర్చిన నిధులతో అన్నదానం చేసినట్లు సంస్థ కన్వీనర్ అంధవరపు బాలకృష్ణమూర్తి తెలిపారు.

పొన్నాడ రామారావు మృతికి సంతాపం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొన్నాడ వెంకటరమణకు పితృ వియోగం జరిగింది. పొన్నాడ వెంకటరమణ తండ్రి పొన్నాడ రామారావు(80) ఇటీవలే మృతి చెందారు. ఈయన మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు, పార్టీ హైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం, పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి, మాజీ జెడ్పీ చైర్మన్ వై.వి.సూర్యనారాయణ, ప్రభుత్వ విప్ కూన రవికుమార్, పొందూరు ఎంపీపీ ప్రతినిధి సువ్వారి గాంధీ, సర్పంచ్ కోరుకొండ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొంచార రమణమూర్తి తదితరులు సంతాపం తెలియజేశారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పాతశ్రీకాకుళం: శ్రీకాకుళం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

వాకలవలసలో అన్నదానం

పాతశ్రీకాకుళం: మండలంలో వాకలవలసలో శ్రీ సాయి గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. అనంతరం నగరంలోని పలు సంస్థలకు చెందిన అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నటుకుల వెంకటసుబ్బారావు మృతికి సంతాపం



వెంకటసుబ్బారావు (ఫైల్ ఫొటో)

శ్రీకాకుళం సిటీ: ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీసెంట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్‌కు పితృవియోగం జరిగింది. నటుకుల వెంకటసుబ్బారావు (85) ఆదివారం ప్రకాశనగర్ కాలనీలో ఆయన స్వగృహంలో మృతిచెందారు. వెంకటసుబ్బారావుకు మాజీ ముఖ్యమంత్రులు మర్రిచెన్నారెడ్డి, నాదెండ్ల భాస్కరరావులతో సన్నిహిత సంబంధం ఉండేది. గతంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయన మృతిపట్ల శ్రీకాకుళం డీఎస్పీ కె.భార్గవరావు నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తదితరులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

భైరినాగులపేటలో దోష నివారణ పూజలు

పాతశ్రీకాకుళం: మండలంలోని భైరినాగులపేటలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రైతులకు పాడిపంటలు చేరువ కావాలని కోరుతూ నాగభైరవ స్వామి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం గ్రహ, నక్షత్ర, దోష నివారణ పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఎటువంటి దోషాలు ఉండకూడదంటూ హోమం జరిపించారు. పెంటనారాయణ మూర్తిశర్మ పర్యవేక్షణలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న గ్రామస్తులు

పసుపులో తెగుళ్లపై అప్రమత్తం



సీతంపేట:

పసుపు పంటను తెగుళ్లు ఆశిస్తున్నాయని, ప్రస్తుతం ఆకుమచ్చ, ఆకుమడత పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉందని సీతంపేట వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల తెగుళ్లు వ్యాప్తి చెందుతాయని చెప్పారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్య పద్ధతులను ఆయన వివరించారు.

ఎరువుల యాజమాన్యం..

పసుపులో నాణ్యమైన ఉత్పత్తులు అధిక దిగుబడులు సాధించాలంటే సమగ్రమైన ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి. పసుపు నాణ్యతను పెంచాలంటే రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను వినియోగించాలి. రసాయనిక ఎరువులతో పాటు వర్మీకంపోస్ట్ ఎరువులను ఎకరాకు 4 టన్నుల చొప్పున వేస్తే భూములు సారవంతమై దుంప పెరుగుదలకు ఉపయోగపడుతుంది. పసుపు పంటకు ఎక్కువ పోషకాలు అవసరం ఉన్నందున ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. దుక్కులో పశువుల ఎరువు 10 టన్నులు, వేపపిండి 200 కిలోలు, సూపర్ ఫాస్ఫేట్ 150 కిలోలు, పొటాష్ 25 కిలోలు వేయాలి. విత్తనం నాటిన 40 రోజులకు యూరియా 50 కిలోలు వేయాలి. 80 రోజులకు యూరియా 50 కిలోలు, పొటాష్ 25 కిలోలు, 200 కిలోల వేపపిండి వేయాలి. 120 రోజులకు యూరియా 50 కిలోలు పోటాష్ 25 కిలోలు వేయాలి. ఈ విధంగా ఎరువులు వేసే నాణ్యమైన దిగుబడులు పొందవచ్చు. తెగుళ్లను అరికట్టవచ్చు. పంటకు ఎరువులను ఉదయం పూట వేయకూడదు.

పాడి పంట

ఆకుమచ్చ తెగులు..

వర్షాలు ఎక్కువగా కురిసినపుడు రోజుల తరబడి నీరు నిల్వ ఉన్నప్పుడు ఈ తెగులు ఆశిస్తుంది. మొక్కల ఆకులపై చిన్నచిన్న పసుపు రంగు చుక్కలు ఏర్పడి తర్వాత గోధుమ రంగు మచ్చలుగా మారుతాయి. తెగులు ఎక్కువగా ఉంటే ఆకులు మాడిపోతాయి. దీని నివారణకు తెగులు సోకిన ఆకులను తొలగించి విడోమిల్ ఎంజెడ్ 3 గ్రాములను లీటరు నీటికి లేదా ట్రైకోడెర్మావిరిడి 8 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. రెండు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.



ఎన్.లక్ష్మీనారాయణ, శాస్త్రవేత్త

ఇగ్నో దరఖాస్తుల స్వీకరణకు నేడు చివరి తేదీ

ఎచ్చెర్ల క్యాంపస్: ఇగ్నో దూర విద్య పీజీ, డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునేందుకు సోమవారం చివరి తేదీ అని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణ డీన్, ఇగ్నో వర్సిటీ జిల్లా సమన్వయకర్త తమ్మినేని కామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు అదనపు సీట్లు మంజూరు

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న బెస్ట్ అవైల్‌బుల్ పాఠశాలల్లో అదనపు సీట్లు మంజూరైనట్టు ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 3, 5, 8వ తరగతుల్లో అదనంగా 190 సీట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. జూన్ 12న లాటరీలో పాల్గొని ఎంపిక కాని విద్యార్థులంతా ఈ నెల 30న కుల ధ్రువీకరణ, ఇతర పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

ఎస్టీయూ దీక్ష రేపు

శ్రీకాకుళం: నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి జీవన సామాజిక ఆర్థిక భద్రత గల పాత పింఛను విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఎస్టీయూ (రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్) సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దశలవారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు, పెన్షనర్లు స్వచ్ఛందంగా పాల్గొనాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకరరావు, సూర్యారావు, శ్రీధర్ కోరారు.

విషపు గడ్డి తిని 40 గొర్రెలు మృతి

పోలాకి: మండలంలోని బెలమర పంచాయతీ చిన్నకోడూరు గ్రామానికి చెందిన లండ దూదయ్యకు చెందిన 40 గొర్రెలు విషపు గడ్డి తిని మృత్యువాత పడ్డాయి. తీర ప్రాంతపు తోటల్లో మేతకోసం వెళ్లిన మందలోని గొర్రెలు గడ్డిమందు పిచికారీ చేసిన గడ్డి మేయడంతో చనిపోయినట్లు గుర్తించారు. జీవాలు మృత్యువాత పడటంతో ఆర్థికంగా నష్టపోయానని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించాడు.

జోరు తగ్గని మహేంద్ర తనయ

మెళియాపుట్టి: మెళియాపుట్టి వద్ద మహేంద్రతనయ నది నిండుగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు బగడ సాగరం గెడ్డ నీరుతో పాటు సరిహద్దు ఒడిశాలోని మహేంద్రగిరి కొండ ప్రాంతాల నుంచి వరద నీరు విస్తారంగా నదిలోకి చేరుతోంది. కుండపోత వర్షాలకు ఇంకా వరద నీరు తగ్గడం లేదు. దీంతో పొలాలు ఇంకా వరద నీటి నుంచి బయటపడటం లేదు. చాలా వరకు పొలాల గట్లు దెబ్బతిన్నాయి.



మెళియాపుట్టి వద్ద ప్రవహిస్తున్న మహేంద్ర తనయ

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

శ్రీకాకుళం:

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ టీచింగ్ సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో పస్తులుండే పరిస్థితి దాపురించిందని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.లక్ష్మీనారాయణ, బి.సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీతాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన ప్రతిసారీ కేంద్రానికి లేఖలు రాస్తున్నామంటూ, ఢిల్లీకి కమిటీని పంపిస్తామంటూ కాలయాపన చేయడం సరికాదన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాల రేషనలైజేషన్‌లో భాగంగా, 42 శాతం ఆర్థిక సహాయం అందిస్తున్నామనే అంశాన్ని ఆధారంగా చేసుకొని ఈ మోడల్ స్కూల్స్ ప్రాజెక్టును ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తున్నామని ఆర్థికశాఖ, కేంద్ర విద్యాశాఖలు సంయుక్తంగా 2015లో ప్రకటన చేశాయని గుర్తు చేశారు. ఇప్పటికి రెండేళ్లు గడిచినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మోడల్ స్కూల్స్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. తక్షణమే తమకు న్యాయం చేయకపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు.

విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నగరంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా యొదురేశ్వరపు మల్లేశ్వరరావు, అధ్యక్షునిగా దాకోజి వెంకటరావు, ప్రధాన కార్యదర్శిగా అనుమంచిపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా కుప్పిలి బ్రహ్మాజి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అనుపోజు కోదండ రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా టేకి వీరభద్రాచారి, కొత్తపల్లి వి.ఎస్.వి దయానందకుమార్‌లను ఎనుకున్నారు. వీరితో పాటు శ్రీకాకుళం, పాలకొండ, టెక్కలి డివిజన్లకు ఒక్కొక్కరిని ఎంపిక చేశారు. వివాహ పరిచయ వేదిక కన్వీనర్లుగా పొట్నూరు శ్రీనివాసరావు, పట్నాల శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్‌గా కోటిపల్లి స్రవంతి ఎన్నుకున్నారు. వీరితోపాటు న్యాయసలహా సభ్యులుగా ఇద్దరిని, కార్యవర్గ సభ్యులు 9 మందిని, గౌరవ సలహాసంఘ సభ్యులు 9 మందిని కలిపి మొత్తం 43మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సెప్టెంబర్ 10న జరుగుతుందని అధ్యక్షులు తెలిపారు.



నూతన కార్యవర్గ సభ్యులు

గురుకుల పాఠశాలల్లో ఖాళీల భర్తీకి చర్యలు

సీతంపేట: గిరిజన గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐటీడీఏ పీఓ ఎల్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట బాలురు, బాలికల పాఠశాలల్లో గణితం, సైన్స్, ఇంగ్లిష్ పోస్టులకు ఏజెన్సీ ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పెద్దమడి పాఠశాలలో సైన్సు, కళాశాలలో గణితం పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సెప్టెంబర్‌లో పర్యాటక ఉత్సవాలు

సీతంపేట: సెప్టెంబర్‌లో పర్యాటక ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఐటీడీఏ పీఓ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఆదివారం చంద్రమ్మగుడిని పీఓ దర్శించారు. ఎదురుగా ఉన్న కొండను పరిశీలించి పర్యాటక ఉత్సవాల నిర్వహణపై ఆరా తీశారు. రహదారి నిర్మించడానికి స్థానిక రైతులతో మాట్లాడారు. పారాగ్లైడింగ్, బంగీజంప్ వంటి సాహసోపేత క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు తాగునీరు, వాహనాల పార్కింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దమయంతినాయుడు, ఈఈ అశోక్, పరిపాలనాధికారి ఆనందరావు, ఆర్ఐ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ ఇన్‌చార్జిల పాలన?

- గిరిజన సంక్షేమ శాఖ శాశ్వత డీడీ లేక పర్యవేక్షణ శూన్యం
- ఐదేళ్లుగా ఇదే పరిస్థితి
- పట్టించుకోని పాలకులు


సీతంపేటలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం

సీతంపేట:

ఐటీడీఏలో అతిపెద్ద విభాగం గిరిజన సంక్షేమ శాఖ. ఐటీడీఏకు ఐఏఎస్ అధికారి ఎంతటి కీలకమో.. గిరిజన సంక్షేమశాఖకు గ్రూప్‌వన్ స్థాయి అధికారిగా డిప్యూటీ డైరెక్టర్(ఉప సంచాలకులు) ఉండటం కూడా అంతే ముఖ్యం. అటువంటి పోస్టును శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకుండా ప్రభుత్వం దోబూచులాడుతోంది. దీంతో గిరిజన సంక్షేమశాఖలో గిరిజన విద్య నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఐటీడీఏ పరిధిలో 47 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 10,940 మంది విద్యార్థులు చదువుతున్నారు. రెండు వసతిగృహాల్లో 226 మంది, ఆరు గురుకుల పాఠశాలల్లో 4 వేల మంది, 22 గిరిజన పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాల్లో 2,680 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇవికాకుండా బెస్ట్‌అవైల్‌బుల్ పాఠశాలలు సుమారు ఐదువందల మంది చదువుతున్నారు. వీటన్నింటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత డీడీపై ఉంది. మెళియాపుట్టి, మందస, సీతంపేట ఏటీడబ్ల్యూఓల క్లస్టర్ల పరిధిలో పాఠశాలల నియంత్రణ చేయాల్సి ఉంది. చదువుతో పాటు మౌలిక వసతుల కల్పన, గిరిపుత్రిక కల్యాణం, అంబేడ్కర్ విద్యానిధి, ఓవర్సీస్ వంటి పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. అయితే ఇటువంటి పోస్టులో ఉన్నతస్థాయి అధికారిని నియమించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఐదేళ్లుగా ఇదే పరిస్థితి..

గిరిజన సంక్షేమ అధికారిగా 2012లో గ్రూప్‌వన్ అధికారి సర్వేశ్వరరెడ్డిని పనిచేశారు. ఆయనకు పదోన్నతి రావడంతో బదిలీపై వెళ్లిపోయారు. అనంతరం ఐటీడీఏ ఏపీఓ నాగోరావు కొద్దినెలల పాటు ఇన్‌చార్జిగా విధులు నిర్వర్తించారు. ఆయన తెలంగాణకు బదిలీపై వెళ్లడంతో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎంపీవీ నాయక్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపకార వేతనాల కుంభకోణంలో ఆయన ఇరుక్కుపోయారు. ఆయన స్థానంలో ఆమదాలవలస ఎంపీడీఓ రోజారాణికి అదనపు బాధ్యతలు అప్పగించారు. కొద్ది రోజుల కిందట ఒకే రోజులో పదవీ విరమణ చేసిన ఒక అధికారిని నియమించారు. అప్పటి నుంచి రోజారాణే డీడీగా విధులు నిర్వహిస్తున్నారు.

గిరిజన సంక్షేమశాఖ డీడీ రీబ్యాక్

గిరిజన సంక్షేమశాఖ డీడీ ఎం.రోజారాణిని రీబ్యాక్ చేశారు. ఆమదాలవలస ఎంపీడీఓగా పనిచేస్తూ ఇక్కడ డీడీగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈమె విధుల్లో అలసత్వం వహిస్తున్నందున జెడ్పీ సీఈఓకు సరెండర్ చేసినట్టు ఐటీడీఏ పీఓ లోతేటి శివశంకర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం. ఆ బాధ్యతలు ఇంకా ఎవరికీ ఇస్తారనే విషయమై స్పష్టత రాలేదు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే..

గిరిజన సంక్షేమశాఖకు ఉన్నతస్థాయి అధికారిని నియమించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత ప్రాతిపదికన అధికారిని నియమిస్తే బాగుండేది. ఈ విషయాన్ని పలుమార్లు గిరిజన సంక్షేమశాఖ రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇప్పటికైనా శాశ్వత అధికారిని నియమించాలి.

– విశ్వాసరాయి కళావతి, పాలకొండ ఎమ్మెల్యే

జీఓ 150 వెంటనే అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ జీఓ 151 విడుదల చేసి ఏడాది పూర్తయినా చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులకు అమలు చేయకపోవడం దారుణమని, పెంచిన జీతాలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శ్రీకాకుళంలోని ఎన్‌జీఓ కార్యాలయంలో చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్న ఉద్యోగులపై పిరమాల్ కంపెనీ మెమోలు, షోకాజ్ నోటీసులు, సుదూర జిల్లాలకు బదిలీలు చేస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, యాజమాన్య వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 31న విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టనున్నామని వివరించారు. అప్పటికీ స్పందించకపోతే సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చంద్రన్న సంచార చికిత్స (104) కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.సుధాకర్, సీహెచ్.వరుణ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఎస్.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌ను సందర్శించిన ఎస్పీ

గార: మండలంలోని పోర్టు కళింగపట్నం బీచ్‌ను ఎస్పీ సీఎం త్రివిక్రమ వర్మ ఆదివారం సందర్శించారు. కుటుంబ సమేతంగా బీచ్‌కు వచ్చిన ఆయన కొంతసేపు ఇసుక దిబ్బెలపై సేదతీరారు. అనంతరం పర్యాటక అతిథి గృహంలో సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్దన్‌తో మాట్లాడారు. బీచ్ అభివృద్ధి, పరిస్థితులపై చర్చించారు. ఆయన వెంట ఎస్‌ఐ బలివాడ గణేష్ ఉన్నారు.

'భాషా పండిత వ్యవస్థను రద్దు చేయాలి'

శ్రీకాకుళం: దశాబ్దాలుగా భాషోపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్న భాషా పండిత వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ శ్రీకాకుళం జిల్లా శాఖ తీర్మానించింది. నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు నిబంధనలు రూపొందుతున్న తరుణంలో భాషా పండిత వ్యవస్థను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో సమాన పనికి సమాన వేతనం అన్న రాజ్యాంగ నిబంధనను కాలరాస్తూ భాషోపాధ్యాయులతో ఏళ్ల తరబడి విద్యాశాఖ పని చేయించుకుంటోందని దుయ్యబట్టారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు పిసిని వసంతరావు, ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భోగాపురపు నరసింహమూర్తి, సమన్వయకర్త పి.శివరామకృష్ణ, కోశాధికారి ఎన్.చంద్రరావు, బి.రామచంద్రరావు, కూన రంగనాయకులు, జి.మీనాకుమారి, లాభాల రామారావు, మురపాక సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్‌తో పదోన్నతులు కల్పించాలి


మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం: ఉమ్మడి సర్వీస్ రూల్స్‌తో జూనియర్ లెక్చరర్లు, డైట్ లెక్చరర్లు, ఉప విద్యాశాఖాధికారులు తదితర పోస్టులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని, స్కూల్ అసిస్టెంట్లు తదితర పోస్టులకు నెలవారీ ప్రమోషన్లు చేపట్టాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా కౌన్సిల్ సమావేశం నగరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్‌లో గిరిజన సంక్షేమ, మునిసిపల్ ఉపాధ్యాయులను చేర్చాలని కోరారు. స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం 2017ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరగనున్న మిలీయనిం మార్చ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బదిలీల కౌన్సెలింగ్‌లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని, తాము పనిచేస్తున్న పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని కోరారు. విద్యా వికాస ఉద్యమాన్ని బలపరచాలన్నారు. సెప్టెంబర్ 2న శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరగనున్న స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖకు సంబంధం లేని వ్యక్తుల పాఠశాలల పర్యవేక్షణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ తీర్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ సెప్టెంబర్‌లో అన్ని మండల, పట్టణ శాఖలు మహా సభలు నిర్వహించాలని కోరారు. జిల్లా కోశాధికారి పొందూరు అప్పారావు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా గౌరవాధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ సభ్యుడు ఎస్.కిశోర్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.రామలక్ష్మి, జిల్లా సహాధ్యక్షుడు బమ్మిడి శ్రీరామమూర్తి, ఎం.వాగ్దేవి, జిల్లా కార్యదర్శులు ఆరిక భాస్కరరావు, పి.ధర్మారావు, బి.విజయకుమారి, కె.వి.శ్రీరామమూర్తి, డి.ప్రకాశరావు, వై.ఉమాశంకర్, కోరాడ వైకుంఠరావు, ఎల్.బాబూరావు, ఎస్.వెంకటరావు, జె.చినబాబు, మహిళా టీచర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి, సభ్యులు సుబ్బలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్లు టి.వైకుంఠరావు, గొంటి సురేష్, పి.మురళి, ఏపీ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు బి.సురేష్, రాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు కేవీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

వయోధికుల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక


కొత్త అధ్యక్షుడు సోమేశ్వరరావును అభినందిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం సిటీ: కలెక్టరేట్ సమీపంలోని ప్రశాంతి వృద్ధ జనాశ్రమంలో ఆదివారం శ్రీకాకుళం వయోధికుల సంఘం సమావేశం నిర్వహించారు. పాత కార్యవర్గ కాలపరిమితి ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగియనున్నందున కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 1నుంచి 2020 సెప్టెంబర్ 30 వరకు కొత్త కార్యవర్గం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

కొత్త కార్యవర్గ అధ్యక్షునిగా కె.సోమేశ్వరరావు, ముఖ్య సమన్వయకర్తగా యు.వి.రమణ, ఉపాధ్యక్షులుగా వడ్డి రమణమూర్తి, కారం వెంకటరావు, పైడిశెట్టి కృష్ణారావు, ఆట్ల శంకరరావు, ఆర్థిక కార్యదర్శిగా బి.ఎల్.ప్రసాద్, ట్రెజరర్‌గా జి.వి. అప్పారావు, ఆరోగ్య కార్యదర్శిగా ఎస్.పి.సన్యాసిలింగం, సంయుక్త కార్యదర్శిగా పి.డి.పి.లాల్‌లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఆర్.రమణమూర్తి తెలిపారు.

కుమారునికి తలకొరివి పెట్టిన తల్లి


అంత్యక్రియలు నిర్వహిస్తున్న తల్లి సావిత్రి

మెళియాపుట్టి: కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడంతో చివరకు తల్లే తలకొరివి పెట్టే దయనీయ సంఘటన మెళియాపుట్టిలో చోటుచేసుకుంది. గ్రామంలోని మాడుగుల సావిత్రి కుమారుడు విశ్వేశ్వరరావు అలియాస్ బుడ్డు(29) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. సావిత్రి భర్త సింహాద్రి 14 ఏళ్ల కిందటే కుటుంబాన్ని వదిలి వేరే ప్రాంతానికి వెళ్లిపోయాడు. దీంతో తల్లి, కుమారుడే నివాసం ఉంటున్నారు. కుమారుడు మృతి చెందడంతో తలకొరివి పెట్టేందుకు ఎవరూ లేకపోవడంతో చివరకు తల్లే తలకొరివి పెట్టింది.

ఆటో ఢీకొని బాలుడికి గాయాలు

రాజాం సిటీ : నగర పంచాయతీ పరిధిలోని పొనుగుటివలస సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంపల రాహుల్ అనే నాలుగేళ్ల బాలుడు గాయాలపాలయ్యాడు. రాజాం నుంచి ప్రయాణికులతో సంతకవిటి వైపువెళ్తున్న ఆటో.. రోడ్డు దాటుతున్న రాహుల్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయాలపాలైన రాహుల్‌ను స్థానికులు ప్రైవేటు వాహనంలో కేర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం తరలించారు. విషయం తెలుసుకున్న సంతకవిటి ఏఎస్సై బీవీ రమణ సంఘటన స్థలానికి చేరుకొని ఆరా తీశారు. అనంతరం కేసు నమోదు చేశారు.

సరిగమల ఊసులేని సుస్వరమది, అంత్యప్రాసలతో పని లేని ఉత్కృష్ట సాహిత్యమది, ఉపమానాలు పెట్టలేని అభినయాలవి, రికార్డుల గొడవ లేని విన్యాసాలు వారివి. జానపదాలు.. పల్లె గుండెకు వినిపించేలా వేల ఏళ్ల పాటు వేణువులూదిన విన్యాసాలు. ఇది కేవలం కళ కాదు ఓ జీవన సంవిధానం. యక్ష గానాలు మొదలుకుని గంగిరెద్దుల ఆట వరకు, తోలుబొమ్మలాట నుంచి తప్పిటగుళ్ల వరకు అంతా నిత్య వినూత్నమే. రైతు బతుకులో వచ్చే ప్రతి వేడుకకు ఇవే ప్రతీకలు. అలాంటి జానపదం పాశ్చాత్య కళల ధాటికి మరుగున పడిపోయింది. ఎక్కడో పల్లెలో అప్పుడప్పుడూ ఓ పాట వినిపిస్తూనే ఉన్నా. జానపదం స్థాయికి ఈ ప్రచారం సరిపోదు. ఈ కళ మళ్లీ జీవం పోసుకోవాలి. ఊరూరా యక్షగానం వినిపించాలి. వీధి వీధినా గంగిరెద్దుల ఆటలు కళకళలాడాలి. రేపు ప్రపంచ జానపద దినోత్సవం. ఈ సందర్భంగా..

జానపదం.. జీవ పథం



వీధి వేషధారణలకే పరిమితమైన జానపద కళాకారులు



ప్రజాచైతన్య కార్యక్రమాలకే పరిమితమైన బుర్రకథలు



గంగిరెద్దులతో జానపద కళాకారులు



పండారి భజన నృత్యవేషధారణలో చిన్నారులు



జానపదకళలకు జీవం పోస్తున్న 'జానపదకెరటాలు' చిన్నారులు

- ★ అంతరించిపోతున్న గ్రామీణ కళలు
- ★ కాపాడుకునేందుకు కళాకారుల పాట్లు
- ★ రేపు ప్రపంచ జానపద దినోత్సవం

ఇచ్ఛాపురం రూరల్:

ఎక్కడో స్పెయిన్‌లోని బుల్‌ఫైట్‌ను నెట్‌లో వెతికి మరీ చూస్తున్న యువత ఇంటి ముంగిట గంగిరెద్దుల ఆటను చూడలేకపోతున్నారు. షకీరా, జస్టిన్ బీబర్‌లను విపరీతంగా ఇష్టపడుతున్న వారు యక్షగానాలు, హరికథల్లోని మాధుర్యాన్ని గ్రహించలేకపోతున్నారు. పాశ్చాత్య మోజులో మనవైన కళలను మనమే దూరం చేసుకుంటున్నాం. ఉత్కృష్టమైన కళా విన్యాసాలను మరుగున పడేస్తున్నాం.

గ్రామాల్లో బుర్రకథ, బుడబుక్కల, బోనెలు, చిరుతలు, తోలుబొమ్మలాట, ఎరుకల సాని, పకీర్ లాంటి కళలు నేటి సమాజానికి తెలీకుండా పోయాయి. వాటిని కాపాడేందుకు ప్రభుత్వాలు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రస్తుతం ఇంటర్నెట్‌పై ఆధారపడి జీవనాన్ని సాగిస్తుండటంతో నాటి కళలు నేడు లేకుండా పోయాయి. కళాకారులు వేషాలు వేస్తున్నా చూసేవారు లేకుండా పోయారు. ఫలితంగా జానపద కళాకారుల జీవనం దుర్భరంగా మారింది.

కళల నిలయంలోనే..

కళాకారులకు పెట్టింది పేరు సిక్కోలు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సైతం ఆట పాటలతో ప్రజలను చైతన్యవంతం చేసేవారు. అయితే ఇప్పుడా పరిస్థితి ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు. పార్టీ సమావేశాలు లేక గ్రామ ఉత్సవాల్లో మాత్రమే వీరు గుర్తుకు వస్తుంటారు తప్ప మిగతా సమయాల్లో మాత్రం వీరి ప్రదర్శనలు మచ్చుకై నా కనిపించడం లేదు. కళనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం నుంచి గ్రామాల్లో కళాకారులు చేసే సందడి ప్రతి రోజు పండుగలా కనిపించేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఫలితంగా కళాకారులు నేడు కూలి పనిచేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు.

కనిపించకుండా పోతున్న కళలు...

సింధూ యక్షగానం, కోలాటం, బుర్రకథ, ఒగ్గ కథ, బుడగ జంగాలు, చిరుతల, బైండ్ల పోతరాజు, ఎరుకల సాని, గంగిరెద్దులు, పాము డోల్లు, పిట్టల దొర, చెక్కభజన, బుడబుక్కల, తోలుబొమ్మలాట, తప్పెటగుళ్లు, హరికథ, పండారి భజనా, డక్కీ కథలు లాంటి కళలు గతంలో మనకు కనబడేవి. ప్రస్తుతం ఆ కళలు గ్రామాల్లో ఎక్కడా కనిపించడంలేదు.

చైతన్య కార్యక్రమాలకే..

బుర్రకథ.. ఈ పేరు వినగానే ఒక్కప్పుడు చిన్నారుల నుంచి ముదుసలి వరకు చూసేందుకు వచ్చేవారు. పిట్టకథలతో పాటు హాస్యం, రౌద్రం, చరిత్ర కారుల జీవిత గాథలు, బాలనాగమ్మ, అల్లూరి సీతారామరాజు వంటి వీరుల కథలు చెప్పే కుమ్మరి మాస్టారు, వాసు మాస్టారు వంటి కళాకారులు ఉండే సిక్కోలులో నేడు నాటి బుర్రకథలకు విలువ లేకుండా పోయింది. ఆనాటి హాస్యం ఇప్పుడు అపహాస్యంగా మారింది. బుర్రకథల ముసుగులో అమ్మాయిలతో వేసే నృత్యాలు ఉంటేనే నేటి తరం బుర్రకథను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దాంతో అటు విలువలు చంపుకోలేక, ఇటు రంగస్థలంపై మమకారం వదల్లేక బాలక లోకనాథం వంటి బుర్రకథా కళాకారులు ప్రజా చైతన్య కార్యక్రమాలవైపే మొగ్గుచూపిస్తున్నారు. కవిటి మండలానికి చెందిన ఈయన ప్రభుత్వం తరపున పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా బుర్రకథల ద్వారా, ఏకపాత్రాభినయం ద్వారా ప్రజలు చైతన్యపరుస్తున్నారు. ఎయిడ్స్, కుటుంబ నియంత్రణ, తల్లిపాల ప్రాముఖ్యత, పారిశుద్ధ్యం, హరితహారం, అక్షరాస్యత, నీటి నిల్వ ఉపయోగాలు, కాలుష్యం తదితర విషయాలపై గ్రామాల్లో ఆట, పాటలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



కళనే నమ్ముకున్నాం

వంశ పారంపర్యంగా వస్తున్న గంగిరెద్దుల కళనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం. జిల్లాలో సుమారు రెండువందలకు పైగా కుటుంబాలు ఉన్నాయి. అందరం ఇదే వృత్తిని నమ్ముకున్నాం. మావి సంచార జాతులు కావడంతో మాలో చదువు వంటబట్టేది చాలా తక్కువ మందికే. కేవలం సంక్రాంతికి తప్ప మిగతా రోజులు పస్తులు ఉండాల్సిందే.

– **చింతాడ పోలయ్య,** *గంగిరెద్దుల కళాకారుడు*



ప్రభుత్వం ఆదుకోవాలి

అంతరించిపోతున్న జానపద కళలను ప్రభుత్వం ఆదరించి ఆదుకోవాలి. మన భారతదేశ సాంస్కృతిక సంప్రదాయాలను ఎలుగెత్తి చాటేదే జానపదం. ఇప్పటికీ ఈ కళపై మక్కువతో నేను సుమారు 500 మంది వరకు చిన్నారులకు 'పండారి భజన'పై శిక్షణ ఇవ్వడం జరిగింది. రామాయణ, భాగవతం ఇతిహాసాలపై మేం ప్రదర్శించే నృత్యరూపకాలు కేవలం ఉత్సవాలకే పరిమితమై పోతున్నాయి. అందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక తరగతులు ప్రవేశపెట్టాలి.

– **తిప్పన ధనుంజయరెడ్డి,** *పండారి భజనా గురువు*



30 ఏళ్లుగా..

30 ఏళ్ల నుంచి జానపద కళాకారునిగా జీవనం సాగిస్తున్నాను. చిన్నతనం నుంచి జానపద కళలంటే ఎంతో ఇష్టం. ఇప్పటికీ సుమారు 2000 కు పైగా ప్రదర్శనలు ఇచ్చాను. ప్రస్తుతం 'జానపద కెరటాలు' పేరుతో చిన్నారులకు జానపద నృత్యంపై శిక్షణ ఇస్తున్నాను. ప్రభుత్వం మావంటి కళాకారులకు ప్రోత్సాహం కల్పిస్తే బాగుంటుంది. అంతే కాకుండా 40 ఏళ్లు దాటిన జానపద కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి.

– **ఉప్పరపల్లి వాసు,** *సీనియర్ జానపద కళాకారుడు*

మోహనరాగం

- ఫొటోగ్రఫీలో రాణిస్తున్న మోహన్
- టెలీఫిల్మ్‌ల రూపకల్పనలోనూ ప్రతిభ చూపుతున్న ఫొటోగ్రాఫర్



విశాఖపట్నంలో టెలీఫిల్మ్ చేస్తున్న మోహన్



విశాఖపట్నంలో ఫొటో ఎగ్జిబిషన్‌లో మోహన్ ఫొటోలు



2012లో జిల్లా ఎస్పీ గోపాలరావు చేతులమీదుగా సత్కారం



అరకు సమీపంలో గిరిజన తండాలో మోహన్ తీసిన ఫొటో



మోహన్ తీసిన అపురూప చిత్రం

రాజాం:

రాజాంలోని బాబానగర్‌లో ఫొటో స్టూడియో నడుపుతున్న రేగిడి మండలం బూరాడ గ్రామానికి చెందిన తేగల మోహన్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఫొటోగ్రాఫర్‌గా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈయన కెమెరా కన్నుతో సహజమైన అందాలను ఇంకాస్త మనోహరంగా చూపిస్తున్నారు. ఎక్కువగా గిరిజన తండాల్లోనూ, మారుమూల ప్రాంతాల్లో ఫొటోలు తీసి ఔరా అనిపిస్తున్నారు.

హైదరాబాద్‌లో శిక్షణ..

ఇంటర్ వరకు ఇక్కడే చదివిన మోహన్ వంశీకృష్ణ అనే వ్యక్తి వద్ద హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. ఆ తర్వాతే ఈయన ప్రొఫెషనల్‌గా మారారు. గిరిజన సంప్రదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లోని చిత్రాలు, ఉమ్మడి కుటుంబాలు జీవనం, పర్యావరణ ఆహ్లాదకర దృశ్యాలను తన కెమెరాలో బంధిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. రెండేళ్ల కిందట జిల్లా ఎస్పీ చేతుల మీదుగా కూడా ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిల్లో జరిగే ప్రదర్శనల్లోనూ తన చిత్రాలను ప్రదర్శించారు.

టెలీఫిల్మ్‌లోనూ..

గ్రామీణ ఫొటోగ్రాఫరైన మోహన్ ఇటీవల నాలుగు టెలీఫిల్మ్‌లో పని చేశారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో తీశారు. వీటిని యూ ట్యూబ్ లో అప్‌లోడ్ చేసి గుర్తింపు సంపాదించుకున్నారు. వీటిలో నాన్నకోసం, లవ్‌గేమ్ అనే టెలీఫిల్మ్‌కు మంచి గుర్తింపు పొందాయి. హీరో వరుణ్ సందేశ్ కొత్తగా నటిస్తున్న సినిమాలో ఫొటోగ్రాఫర్‌గా అవకాశం కూడా లభించినట్లు మోహన్ 'సాక్షి'కి తెలిపారు. వీటితో పాటు రెండు సార్లు విశాఖపట్నంలో విశాఖ ఆర్ట్ మ్యూజియం లో ఎగ్జిబిషన్ నిర్వహించి విశాఖ రీజనల్ లో మంచి గుర్తింపు పొందారు. ప్రభుత్వం తనలాంటి వారిని ప్రోత్సహిస్తే మరింత ముందుకు వెళ్లగలుగుతామని ఆయన చెబుతున్నారు.



ంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహం



రాజాంలో షాంపూలతో బాహుబలిలా..



కంచిలి: బెల్లుపడ గ్రామంలో..



ఇచ్ఛాపురం ముడియా వీధిలో..

దండాలయ్యా ఉండ్రాళ్లయ్యా

జిల్లా వ్యాప్తంగా గణపయ్యలు ఊరూరా కొలువై పూజలందుకుంటున్నారు. అందులో కొన్ని చోట్ల వినూత్నంగా విగ్రహాలను ఏర్పాటు చేసి ఆకట్టుకుంటున్నారు. ఆ చిత్ర మాలిక.



శ్రీకాకుళంలో విజయ గణపతికి పుష్పాలంకరణ



రాజాంలో రంగురాళ్లతో వినాయక విగ్రహం



ఇచ్ఛాపురంలో 15 అడుగుల విగ్రహం

ప్రవేశాలు మెరుగుపడేనా?

- 29, 30 తేదీల్లో ఐసెట్ తుదివిడత కౌన్సెలింగ్
- ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో అరకొరగానే సీట్ల భర్తీ
- బయోమెట్రిక్‌తో వెనకడుగు వేస్తున్న విద్యార్థులు
- యాజమాన్యాల ఆశలన్నీ కౌన్సెలింగ్‌పైనే!



కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు (ఫైల్)

ఎచ్చెర్ల క్యాంపస్: ఏపీ ఐసెట్ – 2017 తుది విడత కౌన్సెలింగ్‌కు ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నెల 29, 30 తేదీల్లో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాల సహాయ కేంద్రంలో ధ్రువపత్రాలు పరిశీలిస్తారు. విద్యార్థులకు చివరి విడత కౌన్సెలింగ్ ఎంతో కీలకం. కళాశాల మరో అవకాశం, గతంలో హాజరు కాని విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ఖాళీ సీట్లు కూడా మెరుగ్గా ఉన్నాయి. యాజమాన్యాలు సీట్లు తగ్గించుకున్నా అరకొరగా ప్రవేశాలు జరిగాయి. కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేస్తారని చాలా మంది మంది విద్యార్థులు ఈ కోర్సులో చేరలేదు. అన్ని యూనివర్సిటీలకు, కళాశాలలకు నోటీసులు జారీచేసినా, బయోమెట్రిక్ హాజరు ఏర్పాటు జరగలేదు. ఈ ఏడాది ఏర్పాటు కూడా ప్రశ్నార్థకంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రవేశాలు పెరుగుతాయన్న అభిప్రాయంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయి. ఇప్పటికే రెండు విడతలు కౌన్సెలింగ్ పూర్తిగాకా జిల్లాలోని ఏడు ఎంబీఏ కళాశాలల్లో 386 సీట్లకు 259 మంది ప్రవేశాలు పొందారు. 67.09 శాతం ప్రవేశాలు జరిగాయి. గతంలో ఎంబీఏలో శత శాతం ప్రవేశాలు జరిగేవి.

ఈ ఏడాది ఒక్కసారిగా తగ్గిపోయాయి. ఎంసీఏ కోర్సు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మాత్రమే ఉండగా, 40కి 12 సీట్లు మాత్రమే నిండాయి. జిల్లాలో ఒక్క వర్సిటీలో కోర్సు ఉన్నా ప్రవేశాలు మాత్రం లేకపోవటం గమనార్హం. వాస్తవంగా ఎంబీఏను చాలా ప్రైవేట్ కళాశాలలు దూర విద్య లెక్కల్లో నిర్వహిస్తున్నాయి. ప్రైవేట్ ఉద్యోగులు ఎక్కువగా ఈ కోర్సు చేస్తున్నారు. ప్రస్తుతం ఆచరణలో జాప్యం అవుతున్న విద్యార్థుల బయోమెట్రిక్ కచ్చితంగా అమలు చేస్తే మాత్రం కొన్ని కళాశాలల్లో కోర్సు నిర్వహణ సైతం సాధ్యం అయ్యే పరిస్థితి ఉండదనటంలో సందేహం లేదు. తుది విడత కౌన్సెలింగ్‌లో ప్రవేశాలు ఎలా ఉంటాయో నిరీక్షించాల్సిందే. తుది విడత కౌన్సెలింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ కేంద్రం ఇన్‌చార్జి, శ్రీకాకుళం పురుషుల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ సూచించారు. గతంలో హాజరు కాని విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావటం, సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలల మార్పునకు చివరి అవకాశమన్నారు.

ఇదేమి నిర్వహణ..?

- శ్రీకూర్మనాథాలయంలో శునకాల సంచారం
- మహా సంప్రోక్షణ చేయాలంటున్న వేద పండితులు
- వైష్ణవ ఆలయంలో గాడి తప్పుతున్న ఆచారాలు



శ్రీకూర్మనాథాలయం



బేడా మండపం, గర్భగుడి మధ్యలో సంచరిస్తున్న కుక్క

శ్రీకూర్మం(గార): కంచి కామాక్షి అమ్మవారి ఆలయంలోకి కాకి ప్రవేశించదని మహా సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టిన సంగతి అందరికీ తెలుసు. కాకి తన ఆహారం కోసం ఆలయ ప్రాంగణంలోకి వచ్చి వాలింది. ఇదీ తీరని అపచారంగా అక్కడి వారు భావించి సంప్రోక్షణ చేశారు. మరి ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీకూర్మంలో శునకాలు సంచరించాయి. దీనికి కూడా మహాసంప్రోక్షణ చేయాలని వేద పండితులు అంటున్నారు. వైష్ణవ 108 దివ్యారామాల్లో ఒకటైన శ్రీకూర్మనాథాలయం చాలా పురాతనమైనది. క్షేత్రంలోని ఆలయ బేడా మండపం (గర్భగుడి చుట్టూ ఉన్న స్థలంలోకి) శునకం ప్రవేశించింది. దక్షిణ ఆలయ ద్వారం గుండా ప్రవేశించి గర్భగుడి చుట్టూ తిరిగి అదే ద్వారం గుండా వెళ్లిపోయింది. అది తన ఆహారం కోసం ఆలయంలోకి ప్రవేశించినా ఆలయమంతటా తిరగడం అపచారంగా భావించాలని పలువురు అంటున్నారు. తప్పనిసరిగా మహాసంప్రోక్షణ జరగాలని వేద పండితులు భావిస్తున్నారు. స్వయంగా దేవేంద్రుడు ప్రతిష్ఠించిన ఈ ఆలయం లక్షల సంవత్సరాల నాటిదిగా చెబుతుంటారు. క్షేత్రంలో వందల ఏళ్ల నాటి ఆచారాలు సంప్రదాయాలు అమలవుతున్నాయి. ఇంతటి మహిమాన్విత క్షేత్రంలో ఇటీవల కొన్ని సంఘటనలు చోటుచేసుకుంటున్నా పెద్దగా ఆచారాలు వైపు చూడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శునకం సంచరించే విషయం కొందరికి తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. అధికారులు, అర్చకులు మహాసంప్రోక్షణ విషయమై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

ముగిసిన గిరి ఒలింపిక్స్

సీతంపేట: సీతంపేట ప్రభుత్వోన్నత పాఠశాల మైదానంలో గత రెండురోజులుగా జరుగుతున్న గిరి ఒలింపిక్ క్రీడలు ఆదివారంతో ముగిశాయి. స్థానిక ఐటీడీఏ పీఓ ఎల్.శివశంకర్‌తోపాటు పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లక్ష్మీషా కూడా హాజరై ఆఖరిరోజున క్రీడలు తిలకించారు. చివరి రోజు వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించారు. వాలీబాల్ ఫైనల్ విజేతగా దోనుబాయి నిలిచింది. శ్రీకాకుళం జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. కొఠిశ తృతీయ స్థానం దక్కించుకుంది. కబడ్డీ ఫైనల్ పోటీలు పెంటిబద్ర, కంగరపుట్టి జట్ల మధ్య జరగ్గా పెంటిభద్ర విజేతగా నిలిచింది. కంగరపుట్టి ద్వితీయ స్థానం, పలాసా జట్టు తృతీయస్థానం కైవసం చేసుకుంది. మహిళల వాలీబాల్ పోటీల్లో గడబపేట ప్రథమ స్థానం, పాంట్ర ద్వితీయస్థానం, సీతంపేట డిగ్రీ కళాశాల జట్టు తృతీయ స్థానం సాధించాయి.

ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ వచ్చేనెల 3న బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. ప్రథమస్థానం రూ.5,116, ద్వితీయస్థానం రూ.3,116, తృతీయ స్థానంకు రూ.2,116 ఇవ్వనున్నట్టు చెప్పారు. క్రికెట్‌లో గెలుపొందిన జట్లకు ప్రథమస్థానం రూ.10,116, ద్వితీయస్థానం రూ.8,116, తృతీయస్థానం రూ.6,116 ఇస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ గున్ను రామ్మోహన్‌రావు, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, హెచ్‌ఎం కొండగొర్లె సుబ్బారావు, క్రీడా సాంస్కృతిక సమన్వయకర్త మంతిన వాసుదేవాచారి, పీడీ,పీఈటీలు ఆర్.సీ రెడ్డి, జెజె రెడ్డి, పి.రమణమూర్తి, కె.జనార్దన్‌రావు, వీ.ఏ భాస్కరరావు, కె.జనార్దన్, రామారావు, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణలతో ఉద్యోగులకు అన్యాయం

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మజ్జి మురళీ



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

పాలకొండ రూరల్: నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మజ్జి మురళీ డిమాండ్ చేశారు. ఆదివారం పాలకొండలో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1991 ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వ, ఉద్యోగాల కుదింపు, పెన్షన్ రద్దు వంటి సంస్కరణలు తెరపైకి తెచ్చి ఉద్యోగులకు అన్యాయం చేసే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని విమర్శించారు. ఈ క్రమంలో న్యాయస్థానాల సూచనలు పాటించక ఉద్యోగుల పొదుపు సొమ్మును కార్పొరేటు సంస్థలకు ఇచ్చే ప్రయత్నాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో దాదాపు లక్షా 64 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి తోసి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం అన్యాయమన్నారు. అఖిల భారత ఉద్యోగుల సమాఖ్య.. సీపీఎస్ విధానానికి వ్యతిరేకమని స్పష్టంచేశారు. ఈ నెల 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు ఎ.కేశవరావు, పి.పురుషోత్తమ, కె.కూర్మినాయుడు, ఎన్.మోహన్‌రావు, తదితరులున్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవాలి



దేవీ పూజలు చేస్తున్న నిర్మలాగీతాంబ



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలాగీతాంబ
- వేడుకగా దేవీ ఆశ్రమంలో పతాకపండగ

ఎచ్చెర్ల: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ తెలిపారు. కుంచాల కుర్మయ్యపేట గ్రామంలోని దేవీ ఆశ్రమంలో వేయిన్నొక్క మేరువుల, కోటిశివలింగాల సంస్థానం శ్రీచక్రపురం పీఠానికి సంబంధించి కీర్తి, యశస్సు చాటిచెప్పే పతాకపండుగ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలాగీతాంబ ఈ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత దేవీ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పతాకానికి వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీచక్రపురం పీఠాధిపతి బాల భాస్కరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్మలాగీతాంబ మాట్లాడుతూ ఆధ్యాత్మికం చాలా గొప్పదన్నారు. ఇక్కడ భిన్న జాతులు, భిన్న మతాలు ఉన్నా సోదర భావంతో ముందుకు సాగడానికి ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలే కారణమన్నారు. దేవీ ఆశ్రమం వద్ద 30 ఎకరాల్లో కోటిశివలింగ సంస్థానం నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. సంకల్పం గట్టిగా ఉంటే దేనినైనా సాధించవచ్చని స్పష్టంచేశారు. బాలభాస్కరశర్మ మాట్లాడుతూ ఇక్కడ 1001 మేరువుల శ్రీచక్రపురపీఠం ఇప్పటికే హైందవజగత్తుకు ధార్మిక సంపదైందన్నారు. ఇప్పుడు దాతల సహకారంతో 30 ఎకరాల స్థలాన్ని సేకరించామని వివరించారు. ఈ పీఠం ప్రపంచ ప్రచార కన్వీనర్ గురుగుబిల్లి లోకనాథం మాట్లాడుతూ దాతలు ఎంతోమంది సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కృషిచేయాలని కోరారు. ఇందులో ఉపనిషన్మందిరం అధ్యక్షులు గుమ్మ నగేష్‌శర్మ, రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాథం, ఆర్థిక వ్యవహారాల కన్వీనర్ పప్పల రాధాకృష్ణ, రమేష్, ఎంపీపీ బీవీ రమణారెడ్డి, సర్పంచ్ బచ్చు కోటిరెడ్డి, జీరు రామారావు, పైడి భాస్కరరావు, ఆనందరెడ్డి, బాడాన జనార్దన్, దుప్పల వెంకటరావు, అప్పారావు, శ్రీపాదశర్మ, పి.సుగుణాకరరావు, తమ్మినేని గోవింద, పైడి చంద్రరావు, పీవీ రమణ, మండవల్లి రవి, తంగుడు నాగేశ్వరరావు, కోరాడ రమేష్, చిట్టి నాగభూషణరావు, రాడ కైలాసరావు తదితరులు పాల్గొన్నారు.

కూర్మనాథుని సన్నిధిలో బీహెచ్‌పీఎల్ అధికారి

గార: శ్రీకూర్మం కూర్మనాథుడిని హైదరాబాద్‌కు చెందిన బీహెచ్‌పీఎల్ అధికారి, సినీనటుడు కళ్లు చిదంబరం తనయుడు సుబ్రహ్మణ్యం సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా వీరు మూలవిరాట్‌ను దర్శించుకున్న అనంతరం లక్ష్మీదేవికి పూజలు చేశారు. తాబేళ్ల పార్కును సందర్శించారు. స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని సుబ్రహ్మణ్యం తెలిపారు. అర్చకులు మంగళాశాసనాలు అందజేశారు. ఆయనతో పాటు సర్పంచ్ బరాటం రామశేషు తదితరులు ఉన్నారు.



సుబ్రహ్మణ్యాన్ని ఆశీర్వదిస్తున్న అర్చకులు

ఆరంభశూరత్వమే!


పైనాపిల్ పరిస్థితి ఇది

- ఐటీడీఏలో ఉద్యానవన, వెలుగు పథకాల నిర్వహణ అంతంతమాత్రమే
- కనిపించని బొప్పాయి, బంతి సాగు
- కోట్లు గుమ్మరించినా కానరాని పథకాలు

సీతంపేట: ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హార్టీకల్చర్, వెలుగు పథకాలు ఆరంభశూరత్వంగానే మిగులుతున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇవన్నీ మరుగున పడిపోతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి ప్రవేశపెట్టిన పలు పథకాలు మూలనపడ్డాయి. ఒక ఏడాది ప్రవేశపెట్టిన పథకాలు మరో ఏడాది కనిపించడం లేదు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఇలా ఎన్నో పథకాలు నిర్వహణ లేక ఆదిలోనే నిలిచిపోయాయి.

ఇదీ పరిస్థితి..

ఐటీడీఏ పరిధిలో 20 సబ్‌ప్లాన్ మండలాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా టీపీఎంయూ (ట్రైబల్ ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్)లో సీతంపేట, పాతపట్నం, మందస, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, భామిని మండలాలున్నాయి. బంతి మొక్కలు 1.50లక్షల వరకు వేశారు. 615 మంది రైతులు 127.96 ఎకరాల్లో సాగుచేపట్టారు. బొప్పాయి 11 వేల ప్లాంట్స్‌కు 700 మందిని ఎంపిక చేశారు. 107 గ్రామాల నుంచి 228 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టగొడుగుల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. 1447 మంది రైతులను గుర్తించి ఎంఎంఎస్ ద్వారా వానపాముల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. వీటిలో 866 మంది రైతులకు కూరగాయల సాగుకు 540.74 ఎకరాల్లో పెంచారు. ఈ పథకాలకు రూ.కోటి వరకు వెచ్చించారు. ఇప్పుడు ఈ పథకాలు కనిపించ లేదు. ఈ ఏడాది వీటి చిరునామా లేదు. గతంలో మార్కెటింగ్ పేరుతో జీడి, పసుపు, కంది ప్రాసెసింగ్ యంత్రాలు వంటి వాటిని కూడా వెలుగు ద్వారా పెట్టి ఆ తర్వాత మూసివేశారు. ఇలా ఒక ఏడాది అమలు చేసిన పథకాలు మళ్లీ తర్వాత ఏడాది అమలుచేయకపోవడం గమనార్హం.


మూలపడిన బొప్పాయిసాగు

బంగాళ దుంపల సాగుదీ అదేదారి...

సీతంపేట ఏజెన్సీలో ప్రయోగాత్మకంగా బంగాళదుంపల సాగు ప్రవేశపెట్టారు. ఇందుకు 10 నుంచి 15 ఎకరాల్లో దీనిని చేపట్టినప్పటికీ వాతావరణం అనుకూలించపోవడంతో సాగు నిలుపుదల చేశారు. పైనాపిల్ తోటల పెంపకానికి గాను కేరళ వెరైటీని ఏజెన్సీలో పరిచయం చేసినప్పటికీ అదికూడా ఆదిలోనే నిలిచిపోయింది. అలాగే పైనాపిల్ విస్తరణ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటకీ చాలా మందికి ఇంకా ఆ పథకానికి సంబంధించిన నిధులు కూడా ఇవ్వకపోవడంతో ఆ పథకం బెడిసికొట్టింది.

పీహెచ్‌వో ఏమన్నారంటే

ఐటీడీఏ ప్రాజెక్టు హార్టీకల్చర్ ఆఫీసర్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. త్వరలో బంతి, బొప్పాయి సాగుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పథకాలు అంతంతమాత్రమే



ఐటీడీఏ ఏ పథకాలు ప్రవేశపెట్టినా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఒకసారి ప్రవేశపెట్టిన పథకాలు మళ్లీ అమలు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోరు. దీంతో గిరిజనులు ఆర్థికంగా నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

విశ్వాసరాయి కళావతి, పాలకొండ ఎమ్మెల్యే

ఫోరం ఫర్ బెటర్ సొసైటీ సేవలు స్ఫూర్తిదాయకం

కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి


మొక్కలను పంపిణీ చేస్తున్న కృపారాణి, రామ్మోహనరావు, తదితరులు

కవిటి: జిల్లాలోని 1098 గ్రామపంచాయతీల్లో లక్ష మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఫోరం ఫర్ బెటర్ సొసైటీ సేవలు స్ఫూర్తిదాయకమని కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, డాక్టర్ కె.రామ్మోహన్‌రావు అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కవిటి మండలం బెజ్జిపుట్టుగలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీలను భాగస్వాములుగా చేస్తూ పర్యావరణాన్ని కాపాడే చర్యలు చేపట్టడం స్వాగతించదగ్గ పరిణామమన్నారు. ఈ సందర్భంగా కృపారాణి, రామ్మోహన్‌రావులను ఫోరం ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, అర్చన దంపతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత బర్ల నాగభూషణం, పూడి లక్ష్మణరావు, సర్పంచ్ ఎం.కృష్ణారావు. జి.రామ్మూర్తి,బొర్ర అప్పలరాజు,పి.శ్రీరాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- జమ్ము సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ


ప్రమాద సంఘటనలో మృతుడు గణేష్


మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి, బంధువులు

నరసన్నపేట: ఆ తల్లి ఆశల దీపం ఆరిపోయింది. అన్నీ తానై చూసుకుంటాడనుకున్న కుమారుడు విగతజీవిగా మారడంతో ఆ తల్లి గుండె విలవిల్లాడిపోతోంది. ఈ విషాదకర సంఘటన ఆదివారం జరిగింది. మండల పరిధిలోని జమ్ము సమీపంలో ఆదివారంరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జలుమూరు మండలం టెక్కలిపాడు పంచాయతీ శివారు గ్రామం గొల్లపేటకు చెందిన పాసి గణేష్ (23) దుర్మరణం పాలయ్యాడు. నరసన్నపేట నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై అతడితో పాటు తాళ్ల గంగయ్య, తాళ్ల అశిరయ్య వెళుతున్నారు. చల్లపేట వైపు నుంచి ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తాళ్ల గంగయ్య, తాళ్ల అశిరయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు తాపీ మేస్త్రీగా పనిచేస్తుండగా గాయపడ్డవారు ఇద్దరూ గొర్లె కాపరులు. ఈప్రమాదంతో గొల్లపేటలో విషాదం అలుముకుంది. ప్రమాద సమాచారం తెలుసుకున్న మృతుడు తల్లి సరసమ్మ, భార్య తులసమ్మలు సంఘటనా స్థలానికి చేరుకుని విలపిస్తున్నారు. గణేష్ తండ్రి పదేళ్లక్రితం మరణించారు. తల్లి సరసమ్మ కుమారుడిని పెద్దచేసింది. పెద్ద అయి అన్నీ తానే అవుతాడనుకుంటే అర్ధంతరంగా మరణించడంతో కుటుంబసభ్యులు రోదిస్తున్నారు. కాగా ప్రమాద సమాచారం తెలుసుకున్న నరసన్నపేట పోలీసులు సంఘటా స్థలానికి వెళ్లి సమీక్షిస్తున్నారు. గాయపడ్డ వారికి శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

నిర్వాసితుల గోడు వినే నాథుడు కరువు

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: వంశధార నిర్వాసితులు తమ సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు వెళ్లినా.. అక్కడ కూడా వారి కష్టాలు వినే నాథుడు లేకపోవడం శోచనీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గార్లపాడు, కొల్లివలస, పాడలి, దుగ్గపురం, కృష్ణాపురం, బ్యారేజీ సెంటర్, కోరాడ నుంచి తండోపతండాలుగా వంశధార నిర్వాసితులు తమకున్న సమస్యలను జేసీ ముందు వె ల్లడించేందుకు వచ్చారన్నారు. తోపులాట జరిగిందని, కొంతమంది రోజంతా లైనులో ఉండలేక తిరిగి వెళ్లిపోయారని వివరించారు. అధికారులు నిర్వాసితులతో ఆటలాడుకుంటున్నారని దుయ్యబట్టారు. గ్రామాల్లో సర్వే చేసి వారికి న్యాయం చేయాలన్నారు. ఆలిండియా న్యాయవాదుల సంఘం అభిప్రాయ సేకరణకు 10 మంది బృ ందాన్ని పోలీసులు అడ్డగించడం దారుణమన్నారు. ఇవన్నీ ఎమర్జెన్సీ రోజుల ను తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్వాసితులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు.

భారీ వర్షంతో అతలాకుతలం


వర్షపు నీటిని బయటకు పారబోస్తున్న దంపతులు

పాలకొండ రూరల్: పాలకొండ పట్టణంతోపాటు మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ఇప్పటికే కురిసిన వర్షాలతో శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. తాజాగా కురిసిన వర్షంతో మండలంలోని అవలంగి గ్రామంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరింది. నిరుపేదల ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికే ఒడిశాలో వర్షాలతోపాటు స్థానికంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగావళి నదీ తీరంలోకి పెద్ద ఎత్తున వర్షపునీరు చేరుకుంది. ఇదే వర్షాలు మరో రెండు రోజులు కురిస్తే నదీ తీరంలో ఉద్ధృతి పెరిగి తీరప్రాంత గ్రామాల్లోకి నీరు చొచ్చుకువచ్చే ప్రమాదముందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

కేసు తప్పుదోవ పట్టిస్తున్నారు

పోలీసుస్టేషన్ వద్ద గిరిజనులు ఆందోళన

పాతపట్నం: మండలంలోనిపెద్దలోగిడి ఎస్టీకాలనీకి చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థిని అగదల పార్వతి (17) మృతి కేసులో పోలీసులు ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదని గిరిజన సంఘ నాయకులు తెంబూరు బాబురావు, వామ యోగి, పార్వతీశ్వరరావు, శ్యామ్, రామారావు ఆరోపించారు. పార్వతి తల్లిదండ్రులు అగదల తాతయ్య, చిన్నిమ్మిలతో పాటు పెద్దలోగిడి గ్రామస్తులు, గిరిజన నాయకులు సుమారు 150 మంది పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం పోలీసుస్టేషన్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ పార్వతి మృతి చెంది వారం రోజులు కావొస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని, కేసును తప్పుతోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇంత వరకు నింతులను పట్టుకోలేదని ఆరోపించారు. న్యాయం జరగకపోతే శ్రీకాకుళంలో ధర్నాలు చేస్తామని, మహిళ మండలి సభ్యులతో ఆందోళన చేపడతామన్నారు. కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని, సహకరించాలని పోలీసులు కోరారు. దీంతో గిరిజనులు వెనుదిరిగారు.


పోలీసుస్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న గిరిజన నాయకులు, బంధువులు



సెల్ఫీ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 77299 42992 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్



యు.వి.సాయికుమార్ మిత్రబృందం, పీఎన్ కాలని, శ్రీకాకుళం



ఉషాకుమారి, రాజీవ్‌నగర్



హారిక, దుప్పలపాడు



కృష్ణసాయి, ఇలిసిపురం



పి.కూర్మారావు మిత్రబృందం, వెలమవీధి

గణనాథునికి విశేష పూజలు



హడ్కోకాలనీలో 1001 పెన్నులతో పూజలు

శ్రీకాకుళం సిటీ: నగరంలో వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం కూడా అన్ని మండపాలు, దేవాలయాల్లో విశేషపూలు నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గూనపాలెంలో స్వామివారికి విశేష అలంకరణ చేశారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో గూనపాలెం వివేకానంద యూత్ ప్రతినిధులు శేషుమాస్టార్ తదితరులు పాల్గొన్నారు. హడ్కోకాలనీలో వినాయకునికి 1001 పెన్నులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నానుబాలవీధిలోని విజయ గణపతి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఇలిసిపురంలోని వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో వసంతపూజ, క్షీరాభిషేక సేవ, విశేషపూజలు నిర్వహించారు. రైతు బజారు వద్ద వినాయక మండపంలో చిన్నారులు భక్తిగీతాలను ఆలపించారు.



గూనపాలెంలో పూజలు చేస్తున్న చిన్నారులు



నానుబాలవీధిలో వినాయకుడికి విశేష పుష్పాలంకరణ

రూ.90 వేలు పలికిన వినాయక లడ్డూ

మొండేటివీధిలోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో వినాయక లడ్డూ ప్రసాదాన్ని వేలం వేశారు. నగరానికి చెందిన కె.భాస్కరరావు, రమేష్‌కుమార్, రాజు మరో ముగ్గురు కలిసి రూ.90 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.



చిన్నారుల భక్తి గీతాల ఆలాపన



మండలవీధి యూత్ ఆధ్వర్యంలో..



ఆకట్టుకున్న దీపాలంకరణ

కబడ్డీ అభివృద్ధికి సహకరించండి

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో కబడ్డీ క్రీడాభివృద్ధికి సంఘ ప్రతినిధులతోపాటు వెటరన్ క్రీడాకారులు, ఔత్సాహికులంతా సహకరించాలని కబడ్డీ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.చిరంజీవిరావు పిలుపునిచ్చారు. కోడి రామ్మూర్తి స్టేడియంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, ఔత్సాహికులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద క్రీడాకారుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలన్నారు. అనంతరం పలువురు వెటరన్ క్రీడాకారులు కబడ్డీ క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు అందించారు. సమావేశంలో పీఈటీ కె.రాజారావు, ఆర్.రామస్వామి, ఎస్.సింహాచలం, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిమ్మపేటలో ఆధ్యాత్మిక ప్రవచనాలు నేడు

గార: శిమ్మపేటలోని శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం రాత్రి 7 గంటల నుంచి ఆధ్యాత్మిక ప్రవచనాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పలాస తపోవనం పీఠాధిపతి పరమానందగిరి స్వామీజీ 'శివ ఐక్య కుటుంబం-మానవతా విలువలు' అనే అంశంపై ప్రవచనాలు చెబుతారని పేర్కొన్నారు.

ఘనంగా మెహెర్‌బాబా కేంద్రం వార్షికోత్సవం



ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న వక్త

శ్రీకాకుళం సిటీ: నగరంలోని కత్తెరవీధిలో అవతార్ మెహెర్‌బాబా కేంద్రంలో 56వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగర సంకీర్తన, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యవక్తలుగా హాజరైన డి.రమణయ్యరాజు (హైదరాబాద్), ఆర్ఎం.రాజు (విశాఖపట్నం మెహెర్ ప్రేమిక సహవాస్ నిర్వహించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు గుడ్ల సత్యనారాయణ, పొట్నూరు భాస్కరరావు, మెహెర్ భక్తులు పాల్గొన్నారు.

ప్రవృత్తి, నివృత్తిల స్వరూపమే మహాభారతం

శ్రీకాకుళం సిటీ: ప్రవృత్తి, నివృత్తి ధర్మాల స్వరూపమే మహాభారతమని వక్త వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి అన్నారు. ఆదివారం నగరంలోని ఉపనిషన్మందిరంలో మహాభారతం పరమార్థం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాభారత అంతర్యాన్ని పరిశీలిస్తే జీవితం భారమయంగా గడపడానికి కాదని, ధర్మమయంగా గడిపి తత్వజ్ఞానం పొంది, శుద్ధమైన వైరాగ్యంతో స్వరూపమైన ఆనందాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో ఉపనిషన్మందిరం అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మా నగేష్, విశ్వనాథం కామేశ్వరరావు, సంపత్ కుమార్, పి.సుగుణాకరరావు, బి.మల్లేశ్వరరావు, చాగంటి బాపయ్య పంతులు, పుల్లెల సీతారామయ్య, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న వక్త వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
2) నొరా దీవులు – కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.

i) వైఫిన్	a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్	b) కథియవార్ తీరం
iii) పాంబన్	c) కొచ్చిన్ తీరం
iv) బైసాలా	d) గంగాడెల్టా

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం – కావేరి నది
2) కుంతాల జలపాతం – కడెం నది
3) డుడుమా జలపాతం – వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.

జలపాతం	నదులు
i) జోగ్	a) సువర్ణరేఖ
ii) యెన్నా	b) కావేరి
iii) శివసముద్రం	c) కృష్ణా
iv) హుంద్రు	d) శరావతి

1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా – కర్ణాటక
4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ – తమిళనాడు
2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.

i) అర్జున	a) కేరళ
ii) చెరాయ్	b) గోవా
iii) శంకరపూర్	c) గుజరాత్
iv) గోపినాథ్	d) పశ్చిమ బెంగాల్

1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం – కర్ణాటక
2) మలబార్ తీరం – కేరళ
3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం – ఒడిశా
2) కోరమాండల్ తీరం – తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్లీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \leq y$
c) If $x < y$ d) If $x \geq y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142-253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ?
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3}+8\frac{7}{9}+2\frac{8}{9}+4\frac{7}{12}=?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$=350\times\frac{60}{100}\times\frac{30}{100}+350\times\frac{40}{100}\times\frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$=400\times\frac{150}{100}=600$
Total number of visitors in Museum B on Saturday
$=120\times\frac{115}{100}=138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$=\left(400\times\frac{65}{100}+120\times\frac{25}{100}\right)=290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188\times\frac{3}{2}=\frac{1}{2}\times188\times\frac{3}{2}=47\times3=141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$=\frac{40\%\text{ of }480+60\%\text{ of }200+75\%\text{ of }120}{3}$
$=\frac{192+120+90}{3}=\frac{402}{3}=134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x=\frac{1}{2},\frac{-18}{7}$
$8y^2+32y-7y-28 = 0$
$(y + 4)(8y-7) = 0$
$y=-4,\frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x=-5,\frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2) (7y - 23) = 0$
$y=-2,\frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x=\sqrt{6889}=\pm83$
II. $y=\sqrt{7142-253}=\sqrt{6889}=83$
Hence $x \leq y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ —— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x=2,\frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7) (7y + 3) = 0$
$y=7,\frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$=\frac{552}{24}\times100-\frac{192.4}{13}\times100=$Rs. 820
Ans: b

13. Required % =
$=\frac{(25+10)-(13+10)}{(25+10)}\times100$
$=\frac{35-23}{35}\times100=34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$=\frac{\frac{253}{30}\times8}{\frac{264.5}{23}\times14}\Rightarrow\frac{67.47}{161}$
$\Rightarrow\frac{1686.75}{4025}\Rightarrow\frac{1687}{4025}$ ***Ans: a***

15. Req.% $=\frac{30-25}{25}\times100=20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9}\times1638\times\frac{19}{7}\times\frac{27}{13}=17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $?=(7+8+2+4)\left(\frac{2}{3}+\frac{7}{9}+\frac{8}{9}+\frac{7}{12}\right)$
$=21+\left(\frac{24+28+32+21}{36}\right)=23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

- mango
- onion
- ladder
- bamboo
- peanut
- lolipop
- compost
- apricot


e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



పాఠశాలల క్రీడల్లో సమూల మార్పులకు శ్రీకారం

- మార్పులకు కసరత్తులు చేసిన పీడీ, పీఈటీల సంఘం
- పీడీ, పీఈటీలకు సెమినార్ కమ్ వర్క్‌షాప్ ఏర్పాటు
- నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహణ

శ్రీకాకుళం న్యూకాలనీ: పాఠశాలల క్రీడల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు నడుం బిగించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల క్రీడలు, నిర్వహణ తదితర అంశాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పీడీ, పీఈటీలకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియం దరిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియం వేదికగా మూడు రోజులపాటు సెమినార్ కమ్ వర్క్‌షాప్ జరగనుంది.

ప్రభుత్వ, జిల్లా పరిషత్, సాంఘిక, గిరిజన, మున్సిపల్, గురుకులం, కెజీబీవీ, మోడల్, ఎస్ఎస్ఏ, ఎయిడెడ్, ప్రైవేటు తదితర అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులంతా ఈ సెమినార్‌కు హాజరుకానున్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్న ఈ సదస్సుకు జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులతోపాటు ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు, విద్యాశాఖాధికారి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. పలు క్రీడల్లో వచ్చిన అధునాతన మార్పులు, క్రీడల నిర్వహణ, పీఈటీలు నిర్వహించే రికార్డులు, రిజిష్టర్లు, విధివిధానాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు.

పాఠశాలల క్రీడల మార్పులు ఇలా..

☛ సెమినార్‌కు వచ్చేటప్పుడు గ్రిగ్స్ పోటీల్లో పాల్గొనే పాఠశాలల పీఈటీలు తమ పాఠశాలల నుంచి జూనియర్స్, సీనియర్స్ గేమ్స్‌కు సంబంధించిన ఎంట్రీ ఫారాలను సిద్ధం చేయాలి. ఆ పాఠశాల హెచ్‌ఎం సంతకంతో ధ్రువీకరించిన బాలబాలికల జూనియర్స్, సీనియర్స్ జాబితాను వేర్వేరుగా తీసుకురావాలి. తీసుకురాని పాఠశాలల విద్యార్థులు గ్రిగ్స్ పోటీల్లో పాల్గొనేందుకు అనర్హులవుతారు. ☛ ముందుగా జూనియర్స్, సీనియర్స్ ఆటలు డ్రా తీసి టోర్నమెంట్ (మీట్)ను ఆర్గనైజ్ చేసే పాఠశాల వైస్‌ప్రెసిడెంట్ (ఆ స్కూల్ హెచ్‌ఎం)కు విధిగా పంపించాల్సి ఉంటుంది. ☛ అథ్లెటిక్స్‌లో జిల్లా మొత్తం మూడు డివిజన్లు చేయనున్నారు. ఇందులో జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా వేర్వేరుగా గ్రిగ్స్ పోటీలు నిర్వహించనున్నారు. ☛ గ్రిగ్స్ పోటీల్లో పాల్గొనే బాలబాలికల జూనియర్స్, సీనియర్స్ విద్యార్థుల జాబితాతోపాటు ఆ పాఠశాల హెచ్‌ఎం సంతకాలతో కూడిన ఐడెంటిటీ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురావాల్సి ఉంటుంది.

☛ కబడ్డీ బాలబాలికలు మినహా.. మిగిలిన గ్రిగ్స్ ఆటల పోటీలన్నీ పాతపద్ధతిలో అంటే బరువు, ఎత్తు వగైరా.. జూనియర్స్, సీనియర్స్‌కు నిర్వహించనున్నారు. ☛ కబడ్డీలో జూనియర్స్, సీనియర్స్‌కు బరువు, తరగతి ఎస్‌జీఎఫ్- అండర్-14, 17 పద్ధతిలో నిర్వహించనున్నారు. ఇందులో అండర్-14 బాలురకు 51 కిలోలు, బాలికలకు 48 కిలోల లోపు బరువు ఉండాలి. అండర్-17 బాలురుకు 57 కిలోలు, బాలికలకు 53 కిలోల లోపు బరువుండాలి. ☛ గ్రిగ్స్ పోటీల ఫైనల్స్ మీట్‌లో ఈ విద్యాసంవత్సరం నుంచి సాఫ్ట్‌బాల్‌తోపాటు బాల్ బ్యాడ్మింటన్ పోటీలను బాలబాలికలకు నిర్వహించనున్నారు. ☛ సెమినార్‌కు వచ్చేటప్పుడు పాఠశాలల క్రీడల రుసుం రూ.300 విధిగా చెల్లించాలి. అలాగే ఎస్‌జీఎఫ్ 9, 10వ తరగతి హాజరు (స్ట్రెంత్)బట్టి రూ.2 చొప్పున ఎంట్రీ ఫీజులను తీసుకురావాల్సి ఉంటుంది.

☛ జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు నేతృత్వంలోని జిల్లా పాఠశాలల క్రీడల సంఘ సమావేశంలో పై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఏర్పాట్లు చేశాం

నేటి నుంచి మూడు రోజులపాటు పీడీ, పీఈటీలకు జరగనున్న సెమినార్ కమ్ వర్క్‌షాప్‌కు అన్ని ఏర్పాట్లు చేశాం. పాఠశాలల క్రీడలను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు డీఈఓ నేతృత్వంలో పలు తీర్మాణాలు చేశాం.

– ఎం.వి.రమణ, వ్యాయామోపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు

పీఈటీలంతా హాజరుకావాల్సిందే..

మూడు రోజులపాటు జరగనున్న సెమినార్‌కు జిల్లాలోని అన్ని యాజామాన్యాల పరిధిలో పనిచేస్తున్న పీడీ, పీఈటీలంతా విధిగా హాజరుకావాలి. గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటాం. హెచ్‌ఎంలు తమ పాఠశాలల్లోని పీఈటీలను రిలీవ్ చేయాలి.

– ఎ.ప్రభాకరరావు, జిల్లా విద్యాశాఖాధికారి

SAKSHI arena one School fest

Brought to you by Dukes Waffy

Associate Sponsor DELHI PUBLIC SCHOOL

చిన్నారుల ప్రతిభకు పట్టం

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017 — SAKSHI MATH BEE

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

Sakshi Telugu Daily Office (RC), Near Vijayaganapathi temple, Palakonda Road, Srikakulam. 9666283534/9010934333కు కాల్ చేయవచ్చు.



జేసీ చక్రధర్‌బాబు కుటుంబసభ్యులకు ప్రసాదాన్ని అందజేస్తున్న దృశ్యం



విజయనగరం కలెక్టర్ దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో



ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

ఆదిత్యున్ని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీకాకుళం సిటీ: అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామివారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ కుటుంబ సమేతంగా ఆదిత్యుని దర్శించుకున్నారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రదరబాబు, జిల్లా ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మలు వేర్వేరుగా తమ కుటుంబాలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రత్యేకంగా పూజలు చేశారు. అనివెట్టి మండపంలో ఆశీర్వదించి ప్రసాదాన్ని ప్రముఖులకు ఈఓ వి.శ్యామలాదేవి చేతులమీదుగా అందజేశారు. అలాగే ఆదివారం పర్వదినం కావడంతో ఆదిత్యుని దర్శనానికి భక్తులు బారులు తీరారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

- జిల్లా అదనపు ఎస్పీ షరీనా బేగం
- జాతీయ క్రీడోత్సవాల సందర్భంగా బాక్సింగ్, స్విమ్మింగ్ పోటీల నిర్వహణ



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న షరీనా బేగం

శ్రీకాకుళం న్యూకాలనీ: క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడానికి తోడ్పడతాయని జిల్లా అదనపు ఎస్పీ షరీనా బేగం పేర్కొన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ (ఈనెల 29న) వేడుకలను పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ క్రీడాకారులకు వివిధ పోటీలను నిర్వహించింది. స్థానిక శాంతినగర్ సమీపంలో గల డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన స్విమ్మింగ్, బాక్సింగ్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా షరీనా మాట్లాడుతూ 16 ఏళ్ల లోపు పిల్లలకు ఇలాంటి ఆటల పోటీలు ఎంతో అవసరమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. శాప్ టీఎస్ఓ ఎల్.దేవానందం మాట్లాడుతూ జాతీయ క్రీడోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు వివిద పోటీలను నిర్వహిస్తామన్నారు. డీఎస్‌డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ క్రీడలలో సుమారు 200 మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. 27వ తేదీన స్విమ్మింగ్, బాక్సింగ్, 28న కబడ్డీ, వాలీబాల్, 29న హాకీ క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 29న ఉదయం 7 గంటలకు పొట్టి శ్రీరాములు జంక్షన్ నుండి కోడి రామ్మూర్తి స్టేడియం వరకు క్రీడా ర్యాలీని నిర్వహిస్తామన్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కోడి రామ్మూర్తి స్టేడియంలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు హారికాప్రసాద్, కార్యదర్శి ఎస్.కాంతారావు, చల్లా జగదీష్, స్విమ్మింగ్ కోచ్ అప్పలనాయుడు, బాక్సింగ్ కోచ్ ఉమామహేశ్వరరావు, పీఈటీలు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం । సోమవారం । ఆగస్టు । 28 । 2017 సాక్షి

జానపదం.. జీవ పథం

సరిగమల ఊసులేని సుస్వరమది, అంత్యప్రాసలతో పని లేని ఉత్కృష్ట సాహిత్యమది, ఉపమానాలు పెట్టలేని అభినయాలవి, రికార్డుల గొడవ లేని విన్యాసాలు వారివి. జానపదాలు.. పల్లె గుండెకు వినిపించేలా వేల ఏళ్ల పాటు వేణువులూదిన విన్యాసాలు. ఇది కేవలం కళ కాదు ఓ జీవన సంవిధానం. యక్ష గానాలు మొదలుకుని గంగిరెద్దుల ఆట వరకు, తోలుబొమ్మలాట నుంచి తప్పిటగుళ్ల వరకు అంతా నిత్య వినూత్నమే. రైతు బతుకులో వచ్చే ప్రతి వేడుకకు ఇవే ప్రతీకలు. అలాంటి జానపదం పాశ్చాత్య కళల ధాటికి మరుగున పడిపోయింది. ఎక్కడో పల్లెలో అప్పుడప్పుడూ ఓ పాట వినిపిస్తూనే ఉన్నా. జానపదం స్థాయికి ఈ ప్రచారం సరిపోదు. ఈ కళ మళ్లీ జీవం పోసుకోవాలి. ఊరూరా యక్షగానం వినిపించాలి. వీధి వీధినా గంగిరెద్దుల ఆటలు కళకళలాడాలి. రేపు ప్రపంచ జానపద దినోత్సవం. ఈ సందర్భంగా..


వీధి వేషధారణలకే పరిమితమైన జానపద కళాకారులు


ప్రజాచైతన్య కార్యక్రమాలకే పరిమితమైన బుర్రకథలు


గంగిరెద్దులతో జానపద కళాకారులు


పండారి భజన నృత్యవేషధారణలో చిన్నారులు

★ అంతరించిపోతున్న గ్రామీణ కళలు
★ కాపాడుకునేందుకు కళాకారుల పాట్లు
★ రేపు ప్రపంచ జానపద దినోత్సవం

ఇచ్ఛాపురం రూరల్:

ఎక్కడో స్పెయిన్‌లోని బుల్‌ఫైట్‌ను నెట్‌లో వెతికి మరీ చూస్తున్న యువత ఇంటి ముంగిట గంగిరెద్దుల ఆటను చూడలేకపోతున్నారు. షకీరా, జస్టిన్ బీబర్‌లను విపరీతంగా ఇష్టపడుతున్న వారు యక్షగానాలు, హరికథల్లోని మాధుర్యాన్ని గ్రహించలేకపోతున్నారు. పాశ్చాత్య మోజులో మనవైన కళలను మనమే దూరం చేసుకుంటున్నాం. ఉత్కృష్టమైన కళా విన్యాసాలను మరుగున పడేస్తున్నాం.

గ్రామాల్లో బుర్రకథ, బుడబుక్కల, బోనెలు, చిరుతలు, తోలుబొమ్మలాట, ఎరుకల సాని, పకీర్ లాంటి కళలు నేటి సమాజానికి తెలీకుండా పోయాయి. వాటిని కాపాడేందుకు ప్రభుత్వాలు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రస్తుతం ఇంటర్నెట్‌పై ఆధారపడి జీవనాన్ని సాగిస్తుండటంతో నాటి కళలు నేడు లేకుండా పోయాయి. కళాకారులు వేషాలు వేస్తున్నా చూసేవారు లేకుండా పోయారు. ఫలితంగా జానపద కళాకారుల జీవనం దుర్భరంగా మారింది.

కళల నిలయంలోనే..

కళాకారులకు పెట్టింది పేరు సిక్కోలు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సైతం ఆట పాటలతో ప్రజలను చైతన్యవంతం చేసేవారు. అయితే ఇప్పుడా పరిస్థితి ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు. పార్టీ సమావేశాలు లేక గ్రామ ఉత్సవాల్లో మాత్రమే వీరు గుర్తుకు వస్తుంటారు తప్ప మిగతా సమయాల్లో మాత్రం వీరి ప్రదర్శనలు మచ్చుకై నా కనిపించడం లేదు. కళనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం నుంచి గ్రామాల్లో కళాకారులు చేసే సందడి ప్రతి రోజు పండుగలా కనిపించేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఫలితంగా కళాకారులు నేడు కూలి పనిచేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు.


జానపదకళలకు జీవం పోస్తున్న 'జానపదకెరటాలు' చిన్నారులు

కనిపించకుండా పోతున్న కళలు...

సింధూ యక్షగానం, కోలాటం, బుర్రకథ, ఒగ్గకథ, బుడగ జంగాలు, చిరుతల, బైండ్ల పోతరాజు, ఎరుకల సాని, గంగిరెద్దులు, పాము డోల్లు, పిట్టల దొర, చెక్కభజన, బుడబుక్కల, తోలుబొమ్మలాట, తప్పెటగుళ్లు, హరికథ, పండారి భజనా, డక్కీ కథలు లాంటి కళలు గతంలో మనకు కనబడేవి. ప్రస్తుతం ఆ కళలు గ్రామాల్లో ఎక్కడా కనిపించడంలేదు.

చైతన్య కార్యక్రమాలకే..

బుర్రకథ.. ఈ పేరు వినగానే ఒక్కప్పుడు చిన్నారుల నుంచి ముదుసలి వరకు చూసేందుకు వచ్చేవారు. పిట్టకథలతో పాటు హాస్యం, రౌద్రం, చరిత్ర కారుల జీవిత గాథలు, బాలనాగమ్మ, అల్లూరి సీతారామరాజు వంటి వీరుల కథలు చెప్పే కుమ్మరి మాస్టారు, వాసు మాస్టారు వంటి కళాకారులు ఉండే సిక్కోలులో నేడు నాటి బుర్రకథలకు విలువ లేకుండా పోయింది. ఆనాటి హాస్యం ఇప్పుడు అపహాస్యంగా మారింది. బుర్రకథల ముసుగులో అమ్మాయిలతో వేసే నృత్యాలు ఉంటేనే నేటి తరం బుర్రకథను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దాంతో అటు విలువలు చంపుకోలేక, ఇటు రంగస్థలంపై మమకారం వదల్లేక బాలక లోకనాథం వంటి బుర్రకథా కళాకారులు ప్రజా చైతన్య కార్యక్రమాలవైపే మొగ్గుచూపిస్తున్నారు. కవిటి మండలానికి చెందిన ఈయన ప్రభుత్వం తరపున పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా బుర్రకథల ద్వారా, ఏక పాత్రాభినయం ద్వారా ప్రజలు చైతన్యపరుస్తున్నారు. ఎయిడ్స్, కుటుంబ నియంత్రణ, తల్లి పాల ప్రాముఖ్యత, పారిశుద్ధ్యం, హరితహారం, అక్షరాస్యత, నీటి నిల్వ ఉపయోగాలు, కాలుష్యం తదితర విషయాలపై గ్రామాల్లో ఆట, పాటలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



కళనే నమ్ముకున్నాం

వంశ పారంపర్యంగా వస్తున్న గంగిరెద్దుల కళనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం. జిల్లాలో సుమారు రెండువందలకు పైగా కుటుంబాలు ఉన్నాయి. అందరం ఇదే వృత్తిని నమ్ముకున్నాం. మావి సంచార జాతులు కావడంతో మాలో చదువు వంటబట్టేది చాలా తక్కువ మందికే. కేవలం సంక్రాంతికి తప్ప మిగతా రోజులు పస్తులు ఉండాల్సిందే.

– చింతాడ పోలయ్య, *గంగిరెద్దుల కళాకారుడు*

ప్రభుత్వం ఆదుకోవాలి

అంతరించిపోతున్న జానపద కళలను ప్రభుత్వం ఆదరించి ఆదుకోవాలి. మన భారతదేశ సాంస్కృతిక సంప్రదాయాలను ఎలుగెత్తి చాటేదే జానపదం. ఇప్పటికీ ఈ కళపై మక్కువతో నేను సుమారు 500 మంది వరకు చిన్నారులకు 'పండారి భజన'పై శిక్షణ ఇవ్వడం జరిగింది. రామాయణ, భాగవతం ఇతిహాసాలపై మేం ప్రదర్శించే నృత్యరూపకాలు కేవలం ఉత్సవాలకే పరిమితమై పోతున్నాయి. అందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక తరగతులు ప్రవేశపెట్టాలి.



– తిప్పన ధనుంజయరెడ్డి, *పండారి భజనా గురువు*



30 ఏళ్లుగా..

30 ఏళ్ల నుంచి జానపద కళాకారునిగా జీవనం సాగిస్తున్నాను. చిన్నతనం నుంచి జానపద కళలంటే ఎంతో ఇష్టం. ఇప్పటికీ సుమారు 2000కు పైగా ప్రదర్శనలు ఇచ్చాను. ప్రస్తుతం 'జానపద కెరటాలు' పేరుతో చిన్నారులకు జానపద నృత్యంపై శిక్షణ ఇస్తున్నాను. ప్రభుత్వం మావంటి కళాకారులకు ప్రోత్సాహం కల్పిస్తే బాగుంటుంది. అంతేకాకుండా 40 ఏళ్లు దాటిన జానపద కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి.

– ఉప్పురపల్లి వాసు, సీనియర్ జానపద కళాకారుడు

మోహనరాగం

- ఫొటోగ్రఫీలో రాణిస్తున్న మోహన్
- టెలీఫిల్మ్‌ల రూపకల్పనలోనూ ప్రతిభ చూపుతున్న ఫొటోగ్రాఫర్


విశాఖపట్నంలో టెలీఫిల్మ్ చేస్తున్న మోహన్


విశాఖపట్నంలో ఫొటో ఎగ్జిబిషన్‌లో మోహన్ ఫొటోలు


2012లో జిల్లా ఎస్పీ గోపాలరావు చేతులమీదుగా సత్కారం


అరకు సమీపంలో గిరిజన తండాలో మోహన్ తీసిన ఫొటో



మోహన్ తీసిన అపురూప చిత్రం

రాజాం:

రాజాంలోని బాబానగర్‌లో ఫొటో స్టూడియో నడుపుతున్న రేగిడి మండలం బూరాడ గ్రామానికి చెందిన తేగల మోహన్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఫొటోగ్రాఫర్‌గా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈయన కెమెరా కన్నుతో సహజమైన అందాలను ఇంకాస్త మనోహరంగా చూపిస్తున్నారు. ఎక్కువగా గిరిజన తండాల్లోనూ, మారుమూల ప్రాంతాల్లో ఫొటోలు తీసి ఔరా అనిపిస్తున్నారు.

హైదరాబాద్‌లో శిక్షణ..

ఇంటర్ వరకు ఇక్కడే చదివిన మోహన్ వంశీకృష్ణ అనే వ్యక్తి వద్ద హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. ఆ తర్వాతే ఈయన ప్రొఫెషనల్‌గా మారారు. గిరిజన సంప్రదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లోని చిత్రాలు, ఉమ్మడి కుటుంబాలు జీవనం, పర్యావరణ ఆహ్లాదకర దృశ్యాలను తన కెమెరాలో బంధిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. రెండేళ్ల కిందట జిల్లా ఎస్పీ చేతుల మీదుగా కూడా ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిల్లో జరిగే ప్రదర్శనల్లోనూ తన చిత్రాలను ప్రదర్శించారు.

టెలీఫిల్మ్‌లోనూ..

గ్రామీణ ఫొటోగ్రాఫరైన మోహన్ ఇటీవల నాలుగు టెలీఫిల్మ్‌లో పని చేశారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో తీశారు. వీటిని యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేసి గుర్తింపు సంపాదించుకున్నారు. వీటిలో నాన్నకోసం, లవ్‌గేమ్ అనే టెలీఫిల్మ్స్ మంచి గుర్తింపు పొందాయి. హీరో వరుణ్ సందేశ్ కొత్తగా నటిస్తున్న సినిమాలో ఫొటోగ్రాఫర్‌గా అవకాశం కూడా లభించినట్లు మోహన్ 'సాక్షి'కి తెలిపారు. వీటితో పాటు రెండు సార్లు విశాఖపట్నంలో విశాఖ ఆర్ట్ మ్యూజియంలో ఎగ్జిబిషన్ నిర్వహించి విశాఖ రీజనల్‌లో మంచి గుర్తింపు పొందారు. ప్రభుత్వం తనలాంటి వారిని ప్రోత్సహిస్తే మరింత ముందుకు వెళ్లగలుగుతామని ఆయన చెబుతున్నారు.


సోంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహం


రాజాంలో షాంపూలతో బాహుబలిలా..


కంచిలి: బెల్లుపడ గ్రామంలో..



ఇచ్ఛాపురం ముడియా వీధిలో..

దండాలయ్యా ఉండ్రాళ్లయ్యా

జిల్లా వ్యాప్తంగా గణపయ్యలు ఊరూరా కొలువై పూజలందుకుంటున్నారు. అందులో కొన్ని చోట్ల వినూత్నంగా విగ్రహాలను ఏర్పాటు చేసి ఆకట్టుకుంటున్నారు. ఆ చిత్ర మాలిక.


శ్రీకాకుళంలో విజయ గణపతికి పుష్పాలంకరణ


రాజాంలో రంగురాళ్లతో వినాయక విగ్రహం


ఇచ్ఛాపురంలో 15 అడుగుల విగ్రహం